SHIVA SURYA TELUGU DAILY

శివసూర్య

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక

కర్నూలు సంపుటి : 03, సంచిక : 354 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూసోమవారం- 31 -ఆగస్టు - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa,

నేపాల్‌లో విరిగిపడిన
భారీ మంచు కొండ

- గిరాంగ్ పోర్ట్‌ను పూర్తిగా తుడిచిపెట్టిన ప్రవాహం
- గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన వరద
- నదిలో పడటంతో 300 అడుగుల ఎత్తున ఎగిసిపడిన అలలు
- శాస్త్రవేత్తల నివేదికలో వెల్లడైన విపత్తు వివరాలు

ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష
ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్

- సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు హాజరు
- కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించిన పరీక్ష
- 2 కేంద్రాల్లో నిలిచిన పరీక్ష- అభ్యర్థుల ఆందోళన

ఢిల్లి : నీట్ పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. సుమారు 2.73 లక్షలకు పైగా అభ్యర్థులు వైద్య ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షను నేషనల్ బోర్డ్ ఆఫ్

ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్ బీఈఎంఎస్) సంస్థ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ విధానంలో నిర్వహించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. అయితే, రాజస్థాన్ లోని జైపుర్ లో 2 పరీక్ష కేంద్రాల్లో జరగాల్సిన పరీక్షలను వాయిదా వేశారు. విద్యుత్ అంతరాయంతో పరీక్షలు సజావుగా జరగలేదని, తిరిగి సెప్టెంబర్ 5న పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్ బీఈఎంఎస్ వర్గాలు తెలిపాయి. మధ్యాహ్నం 3 గంటలకు రీ టెస్ట్ ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నాయి. పరీక్షా కేంద్రం, సవరించిన అడ్మిట్ కార్డులతో సహా తదుపరి వివరాలు మిగతా..2లో

భారత్- ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్- యురేనియం సరఫరా,
యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

- భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య సంబంధాలు మరింత బలోపేతం
- 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు చేర్చాలని లక్ష్యం
- భారత్‌కు యురేనియం సరఫరా, ఉజ్బెకిస్థాన్‌లో యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు
- ప్రధాని మోదీ ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్

ఢిల్లి : మధ్య ఆసియాలో కీలక దేశమైన ఉజ్బెకిస్థాన్‌తో భారత్ తన వ్యూహాత్మక బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల ఉజ్బెకిస్థాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్‌తో ఆదివారం తాష్కెంట్‌లో ఉన్నత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సంబంధాల్ని 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఇరువురు నేతలు సంయుక్తంగా ప్రకటించారు. ప్రస్తుతం భారత్- ఉజ్బెకిస్థాన్ మిగతా..2లో

రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు
అభివృద్ధి చేస్తున్నాం

- వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు
- చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో కలిసి పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడి

ఢిల్లి : రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకం : ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు

మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్
అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

- రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు
- మంత్రుల శాఖలను మార్చే పనిలో సీఎం, పీసీసీ వర్గాలు
- సుదర్శన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో కాంగ్రెస్

ఢిల్లి : రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైందా? అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యేలోపే మంత్రి మండలి విస్తరణ, ప్రక్షాళనకు సీఎం సిద్ధమవుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడిచిన నాలుగైదు రోజులుగా రేవంత్ రెడ్డి తన జట్టులో మార్పులు, చేర్పులపై కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలు, సామాజిక సమీకరణాలను ఇందుకు ప్రాతిపదికగా తీసుకుంటున్నట్లు సమాచారం. రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. వారం, పది రోజుల్లో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ నడుస్తోంది. మంత్రి కొండా సురేఖపై చర్యలు తీసుకునే విషయంలో కొనసాగుతున్న జాప్యం, సీడబ్ల్యూసీ సమావేశం సమయంలో సీఎం రేవంత్ రెడ్డి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా భేటీ కావడం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి. నాలుగైదు రోజులుగా సీఎం కసరత్తు చేస్తుండడం లాంటి తాజా రాజకీయ పరిణామాలను చూస్తే మంత్రివర్గ విస్తరణతో పాటు ప్రక్షాళన ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుత మంత్రుల శాఖల్లోనూ పెద్ద ఎత్తున మార్పులు చేర్పులు చోటుచేసుకునే అవకాశం కనిపిస్తోంది. దాదాపు మంత్రుల అందరి శాఖలను మార్చే పనిలో సీఎం ఉన్నట్లు పీసీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. మిగతా..2లో

నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'.. సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ

- కాంగ్రెస్ సర్కార్ వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు పరం చేయడానికి కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.
- ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే తాము పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

హైదరాబాద్, ఆగస్టు 30: నగరం నడిబొడ్డున మరో భారీ భూ కుంభకోణానికి కాంగ్రెస్ సర్కార్ తెరలేపిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్, అజామాబాద్‌లో తెలంగాణ ఆయిల్‌ఫెడ్‌కు చెందిన రూ.500 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను రేవంత్ సర్కార్ రూ.87 కోట్లకే ప్రైవేటు పరం చేయడానికి కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. నగరం నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆయన లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే తాము పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..

రేపు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం

ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

రాయలసీమ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్

సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.చేసిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.

ఏపీలో ప్రభుత్వం అనేది ఉందా?'

లేదని, కరువు నెలకొందని, మరొకవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం మధ్యతరగతి ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నా, కూటమి పాలకులు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(ఆదివారం) విశాఖపట్నం నుంచి మీడియాతో మాట్లాడిన బొత్స.. రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం ఉంటే, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యక్తిగత ఆరోపణలతోనే కాలక్షేపం చేస్తుందని ధ్వజమెత్తారు. 'రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు.. కరువు నెలకొంది, రోజుకు 10 సార్లు కరెంట్‌పోతుంది. విద్యుత్ సమస్యపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు. డీఎస్సీలో పరీక్షలు రాయకుండానే ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకుంది. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. జీవోలు ఇవ్వడం.. రద్దు చేయడం ఏంటి?, గ్యాస్ రూ. 937.. మధ్య తరగతి ప్రజలు ఎలా బ్రతకాలి?, అన్నపూర్ణ లాంటి ఏపీలో కిలో బియ్యం రూ. 70 ఉందిరాష్ట్రంలో చంద్రబాబులా అందరూ డబ్బులొన్న వాళ్లు ఉండరు. ధరలు పెరిగినట్లు తలసరి ఆదాయం పెరుగుతుందా?, పంచదార కేజీ రూ. 75 ఎలా కొనాలి?, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగితే ప్రజలు ఎలా బతకాలి. రాష్ట్రంలో క్రైం పెరిగింది. హత్యలు, అత్యాచారాలు, గంజాయి ఇవే రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు, కరువు నెలకొంది. పబ్లిక్ మీటింగ్‌ల్లో చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. టైం పాస్ చేయడానికి చంద్రబాబు అరకు రావాలా?, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా?' అని ప్రశ్నించారు బొత్స.

నేపాల్‌లో విరిగిపడిన భారీ మంచు కొండ

ఢిల్లి : నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో ఊహించని రీతిలో పెను విపత్తు సంభవించడం తెలిసిందే. ఆ జలప్రళయం 700కి పైగా ప్రాణాలను బలిగొంది. సహాయక చర్యలు కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన ప్రవాహం ఓ ప్రాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, రాళ్ల వరద సృష్టించిన బీభత్సం వివరాలను శాస్త్రవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. వారి కథనం ప్రకారం, లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వత శ్రేణిలో సుమారు 16,700 అడుగుల ఎత్తు నుంచి ఓ భారీ మంచు శిఖరం విరిగిపడింది. దాదాపు 1.5 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ మంచు పర్వతం, భారీగా రాళ్లు, మట్టి సహా సమీపంలోని నదిలో కుప్పకూలింది. దీంతో నదిలో సుమారు 300 అడుగుల ఎత్తున ఓ రాకాసి అల ఏర్పడింది. ఈ భీకర ప్రవాహం అసాధారణ వేగంతో పర్వత లోయల గుండా ప్రయాణించింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, బురద, రాళ్ల మిశ్రమ ప్రవాహం ధాటికి దాని మార్గంలోని గిరాంగ్ పోర్ట్ అనే ప్రాంతం పూర్తిగా జలసమాధి అయింది. క్షణాల్లోనే ఈ ప్రాంతం రూపురేఖలు లేకుండా సర్వనాశనమైందని శాస్త్రవేత్తలు వివరించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారత్- ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్- యురేనియం సరఫరా,

యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్లుగా ఉండగా, దీనిని 2030 నాటికి ఏకంగా 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. మైనింగ్, పర్యటకం, సంస్కృతి, విద్య, ఆయుర్వేదం తదితర కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరు దేశాలు 11 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో కూడా సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇక్కడ ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా (లాంగ్ టర్మ్ సప్లై) యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి. డిజిటల్ చెల్లింపుల రంగంలో కూడా భారత్‌కు కీలక పురోగతి లభించింది. ఇక్కడ భారత్‌కు చెందిన ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నేషనల్ ఇంటర్‌బ్యాంక్ ప్రాసెసింగ్ సెంటర్ జేఎస్‌సీ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా భారతీయ యూపీఐ యాప్‌ను ఉపయోగించే వారు ఉజ్బెకిస్థాన్‌లోని ఖ్యు= నేషనల్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వ్యాపార చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడుతుంది.

రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేస్తున్నాం

ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం : చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి..

అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

"కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'.. సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ

మొదటి పేజి తరువాయి

దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన రేవంత్ సర్కార్.. రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయింది. రూ.500 కోట్ల విలువ చేసే ఆయిల్‌ఫెడ్ భూములను కేవలం రూ.87 కోట్లకు ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైంది' అని హరీశ్ లేఖలో రాసుకొచ్చారు. ఆ సొమ్మును చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగానే ఉందని, అయినా వారిని కాదని ప్రైవేటు వ్యక్తులకై భూములను ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని,

ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పేదల పొట్టగొట్టి పెద్దలకు పల్లీలు, బఠాణీల్లా వేల కోట్ల రూపాయల భూములు పంచుతోందని ఘాటు విమర్శలు చేశారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా.. కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలోకి తొక్కారని ధ్వజమెత్తారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం కారుచౌకగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తోందని ఫైరయ్యారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి శ్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దుచేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల సొత్తును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.. ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది.

భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలు

విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు.

ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళిక

విశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది.

పరిశోధన, శిక్షణకు పెద్దపీట

వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల

సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ - అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించేందుకు కొందరు మంత్రులు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ : ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండగా, ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తే మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. దీంతో మొత్తం మూడు నుంచి నాలుగు బెర్తులు అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల వారికి ఈసారి అవకాశం : ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఈసారి అవకాశం కల్పించే

విషయం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రి పదవిపై ఆసక్తి చూపుతుండడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో కేబినెట్‌లోకి తీసుకుని, స్పీకర్ పదవిని మరో నేతకు అప్పగిస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఏఐసీసీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి పేరు ప్రతిపాదనకు వస్తే సమీకరణాలు మారే అవకాశం ఉందంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళతామని సీఎం పదే పదే చెబుతున్నారు. దీంతో ఆయనకు మంత్రి మండలిలో స్థానం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరును పరిశీలించే అవకాశం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ : ఈ ఏడాది నవంబర్ గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈరవత్రి అనిల్‌ను ముందుగానే కేబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా సీఎం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ నడుస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్ ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది. ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే కేబినెట్ విస్తరణతో పాటు స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త వారికి అవకాశం ఇలా భారీ స్థాయిలో మార్పులు చేర్పులకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష- ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్

మొదటి పేజి తరువాయి

విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, దిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

రాజస్థాన్ లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు. తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

నీట్ యూజీ పేపర్ లీక్ వివాదం

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్ టీఏ) మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో దిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షల్లో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్ లీక్ లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించకపోవడం విచారకరం

సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కీలక వ్యాఖ్యలు- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సూచన

ఢిల్లి : సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రముఖ న్యాయకోవిదులను నియమించాలనే వాదనను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆదివారం బలపరిచారు. ఇలా చేయడం వల్ల ప్రతిభావంతులతో సుప్రీంకోర్టు ధర్మాసనం వైవిధ్యభరితంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రముఖ న్యాయకోవిదులు న్యాయ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (3)(సీ) ప్రకారం ఇటువంటి నియామకానికి వీలున్నప్పటికీ, గత 76 ఏళ్లలో హైకోర్టు న్యాయమూర్తులు లేదా ప్రాక్టీసింగ్ న్యాయవాదులు తప్ప మరెవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాకపోవడం విచారకరమని అన్నారు. దిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో జస్టిస్ భూయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది అదే!

"సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా న్యాయకోవిదుడిని (న్యాయశాస్త్ర నిపుణుడు) నియమించడానికి మన రాజ్యాంగంలో అవకాశం ఉన్నప్పటికీ, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు దాటినా ఇప్పటివరకు అటువంటి నియామకం జరగలేదు. ఒక విశిష్ట న్యాయకోవిదుడు కోర్టుకు గొప్ప విలువను తీసుకురాగలరు. తన

పాండిత్యంతో, అత్యున్నత స్థాయిలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణనీయమైన కృషి చేయగలరు. ప్రముఖ న్యాయకోవిదులు, న్యాయ పండితుల భాగస్వామ్యం సుప్రీంకోర్టు పనితీరుపై కీలక ప్రభావాన్ని చూపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో జడ్జీలుగా న్యాయశాస్త్ర నిపుణులు ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. అయితే కేంద్ర ప్రభుత్వం లేదా కొలీజియం ఈ అంశాన్ని ఇప్పటివరకు పరిశీలించలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపిక కావడానికి అవసరమైన లోతైన పరిజ్ఞానం భారతీయ న్యాయకోవిదులకు లేదని వారు భావిస్తున్నారు."

జస్టిస్ ఉజ్జల్ భూయాన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి

అదే ఆనవాయితీగా వస్తోంది : జస్టిస్ ఉజ్జల్ భూయాన్

సాధారణంగా హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి లేదా ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు జడ్జీగా నియమించడం ఆనవాయితీగా వస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో బార్ అసోసియేషన్ నుంచి నేరుగా నియామకాలు జరిగాయని, ఆ నియమకాలు అద్భుతమైన ఫలితాలను ఇచ్చాయని గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ న్యాయకోవిదులు ఎవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ న్యాయకోవిదులు సుప్రీంకోర్టులో భాగమై ఉంటే గణనీయమైన కృషి చేయగలిగే అద్భుతమైన మేధావులు న్యాయ రంగంలో ఉండేవారని అభిప్రాయపడ్డారు. "సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయ నిర్ణయాధికార సంస్థ మాత్రమే కాదు. అది దేశానికి నైతిక, చట్టపరమైన, రాజ్యాంగపరమైన అంతరాత్మ సంరక్షకురాలు. సుప్రీంకోర్టు సాంకేతిక అంశాలకు అతీతమైనది. ప్రతిభావంతులైన న్యాయమూర్తులతో ధర్మాసనాన్ని వైవిధ్యభరితంగా మార్చడానికే విశిష్ట న్యాయవేత్త అనే నిబంధనను ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తిని విశిష్ట న్యాయవేత్తగా గుర్తించడానికి, అతను కోర్టు ముందు న్యాయవాద వృత్తిని చేపట్టాల్సిన అవసరం లేదు. లాయర్లు, జడ్జీలను న్యాయకోవిదులుగా వర్గీకరించగలిగినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(3) ప్రకారం ఈ పదాన్ని ఆ రెండు వర్గాలకు మించి విస్తరించాలి. చట్టంలో నైపుణ్యం ఉన్న లేదా చట్ట రంగంలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తిని న్యాయకోవిదుడిగా పిలవడానికి అర్హత ఉంటుంది. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా నామినేట్ కావడానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం కనీసం అధికారిక న్యాయశాస్త్ర డిగ్రీ కూడా అవసరం లేదు. న్యాయ పండితులకు ఆచరణాత్మక అనుభవం కొరవడిందన్న వాదనను అవాస్తవం. అమెరికా, బ్రిటన్, కెనడా, కెన్యా వంటి పలు దేశాల్లో ప్రముఖ న్యాయకోవిదులు రాజ్యాంగ న్యాయస్థానాల జడ్జీలుగా నియమితులవుతున్నారు" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు.

యూనివర్సిటీల గురించి కీలక వ్యాఖ్యలు

ప్రశ్నించే, స్వేచ్ఛగా ఆలోచించే సంస్కృతి విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోనే ప్రారంభం కావాలని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం ఒక తరం నుంచి మరొక తరానికి జ్ఞానాన్ని అందించేవిగా మాత్రమే ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అవి విద్యార్థులకు స్వతంత్రంగా ఆలోచించడానికి, ప్రశ్నించడానికి సహాయపడాలని తెలిపారు. స్వేచ్ఛను, భిన్నత్వాలను నిజంగా గౌరవించే ప్రజాస్వామ్యాన్ని సమాజం కోరుకుంటే దానికి పునాది విశ్వవిద్యాలయాల్లోనే వేయాలని పేర్కొన్నారు.

శివసూర్య
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704

శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప
ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.40 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా అయ్యప్ప ఆలయం అభివృద్ధి చెందాలి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

మెళియాపుట్టి పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ విలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు ఆదివారం నూతన అయ్యప్ప ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివరాలకు వెళ్తే... మెళియాపుట్టి మండలం పట్టుపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారు ట్రస్టు ద్వారా అనుమతుల పొంది నూతనంగా నిర్మించనున్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం చాపల పురోహితులు వనమాలి వెంకటరమణమూర్తి శర్మ, గ్రామ పురోహితులు పాలవలస రాంబాబు శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టుపురం గ్రామంలో అయ్యప్ప ఆలయ నిర్మాణం భక్తుల చిరకాల కోరిక అని, ఈ ఆలయం భవిష్యత్తులో భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అలాగే ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ.40,00,000/- (నలభై లక్షల రూపాయలు) నిధులు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టుపురం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని,ఈ ఆలయం త్వరితగతిన పూర్తయి భక్తులకు అందుబాటులోకి రావాలని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాల అయ్యప్ప స్వామిని ప్రార్థిస్తున్నాం అని అన్నారు. ఆధ్యాత్మికతతో పాటు గ్రామ అభివృద్ధికి కూడా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాను."అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు భక్తులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

శివన్ ఎర్రం నాయుడు
జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మెళియాపుట్టి : పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు శివన్ ఎర్రంనాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఆదివారం నిమ్మాడ లోని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, శ్రావ్య దంపతుల స్వగృహంలో వారి కుమారుడు శివన్ ఎర్రం నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..ఈ జన్మదిన వేడుకల్లో పలువురు మంత్రులతో, శాసనసభ్యులతో కలిసి శివన్ ఎర్రం నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శివన్ ఎర్రం నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శివన్ ఎర్రం నాయుడును ఆశీర్వదించి, ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

పాతపట్నంలో ఆధునిక బస్ షెల్టర్ నిర్మాణ పనుల ప్రారంభం

కేంద్రమంత్రి విమానాయశాఖ మంత్రి ఆదేశాలతో

ఐటీడీఏ నిధులు రూ. 20 లక్షలు మంజూరు చేయించిన కేంద్రమంత్రి

మెళియాపుట్టి/పాతపట్నం: పాతపట్నం పట్టణ ప్రజలు, ప్రయాణికులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో సరైన బస్ షెల్టర్ వసతి లేక నిత్యం వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని గమనించిన స్థానిక తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు పైల బాబ్జి, పాతపట్నం టౌన్ పార్టీ అధ్యక్షుడు సైలాడ సతీష్ తదితర ముఖ్య నేతలు ఈ తీవ్రమైన సమస్యను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్థానిక ప్రజల అవసరాలు, ప్రయాణికుల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెంటనే స్పందించి సంబంధిత ఐటీడీఏ అధికారులతో మాట్లాడి, యుద్ధప్రాతిపదికన మోడ్రన్ బస్ షెల్టర్ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు, సమగ్ర అంచనాలు రూపొందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి ప్రత్యేక చొరవతో ఐటీడీఏ (×ఙూ) నిధుల నుంచి సుమారు రూ. 20 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని అత్యంత వేగంగా మంజూరు చేయించారు. నిధులు మంజూరైన వెంటనే శనివారం స్థానిక నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ ఆధునిక బస్ షెల్టర్ నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవ వల్ల పాతపట్నం రూపురేఖలు మారబోతున్నాయని, అన్ని హంగులు, అత్యాధునిక సౌకర్యాలతో ఈ బస్ షెల్టర్ నిర్మాణం అతి త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యను పరిష్కరించి బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు విడుదల చేయించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కి ఇందుకు విశేష కృషి చేసిన నాయకులు పైల బాబ్జి, సైలాడ సతీష్ తదితరులకు పాతపట్నం పరిసర ప్రాంత ప్రజలు, ప్రయాణికులు, పార్టీ శ్రేణులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

పిల్లలు సమస్యలు గుర్తించి
అధికారుల ద్వారా పరిష్కరించ గలగాలి..... షాలిని

తాడేపల్లి, శివసూర్య, ఆగస్టు 30: తాడేపల్లి మండలం వడ్డేశ్వరం, కొలనుకొండ గ్రామాలలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో 30-8-2026న గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ లో భాగంగా కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా ఆధ్వర్యంలో ఏ.పి.జె అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్, లిల్లీ కిషోర బాలికల గ్రూపులు సందర్శించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ వారి ఆంధ్ర ప్రదేశ్ మానిటరింగ్ మరియు డెవలప్మెంట్ అధికారి శ్రీలంక నుండి వచ్చిన షాలిని మాట్లాడుతూ భవిష్యత్ పిల్లలదే వారికి మంచిసమాజాన్ని అందించడం మనందరి బాధ్యత అని సమస్యలను పరిష్కరించడంలో పిల్లల పాత్ర చాలా కీలకమైనదని నేటి ఆధునిక ప్రపంచంలో పిల్లలకు కేవలం చదువు మాత్రమే సరిపోదు, జీవితంలో వచ్చే సవాళ్లను, సమస్యలను సొంతంగా ఎదుర్కొనే నైపుణ్యం కూడా చాలా అవసరం అని సమస్యలు సాధించటంలో పిల్లల పాత్ర, దాని ప్రాముఖ్యత మరియు వారిని ఎలా ప్రోత్సహించాలో నేర్చుకోవటానికి ఈ బాలల పార్లమెంట్ అనేది ఒక చక్కని వేదికలా ఉంటుందని ప్రతీ పిల్లవాడు ఈ బాలల పార్లమెంట్ లో సభ్యులుగా చేర్పించే బాధ్యత మనమందరం తీసుకోవాలి అని అన్నారు.తరువాత సెంట్రల్ ఈస్ట్ ఇండియా నేపాల్ మానిటరింగ్ మరియు ఇవాళ్యూషన్ రిపోర్టింగ్ అధికారి సిస్టర్ కళా మాట్లాడుతూ పెద్దలతో పోలిస్తే పిల్లలకు లోకజ్ఞానం తక్కువగా ఉన్నప్పటికీ,వారి ఆలోచనలు చాలా వినూత్నంగా ఉంటాయని వారు సమస్యలను వేరే కోణంలో చూసి సులభమైన పరిష్కారాలు కనిపెట్టగలరు,కాకపోతే పెద్దలుగా మనం వారికి అండగా నిలబడి ప్రోత్సహించాలి అని ఏదైనా ఒక చిన్న సమస్యను లేదా పజిల్‌ను పిల్లలు సొంతంగా సాధించినప్పుడు వారిలో "నేను చేయగలను" అనే ఉత్సాహం,నైపుణ్యం మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతాయి కాబట్టి వారిని ఈ బాలల పార్లమెంట్ ద్వారా ప్రోత్స హించాలని మెరుగైన సమాజ నిర్మాణానికి పిల్లలు అడుగులు వేసే విధంగా సపోర్ట్ చేయాలని అని అన్నారు.ఈ కార్యక్రమం లో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మెర్సీ జార్జ్, సిబ్బంది అత్తోట పోతురాజు, పెద్దిపాగ అనిల్, నేలటూరి నాగమణి గుడ్ షెఫర్డ్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ శోభితమైన బృందావనం -
కనుల పండుగగా మధ్యారాధన వేడుకలు



మంత్రాలయం,శివసూర్య,ఆగ స్టు 30: స్వర్ణ శోభితమైన బృందావనం - కనుల పండుగగా మధ్యారాధన వేడుకలు అన్నట్లుగా భక్తజన కోటికి ఇలవేల్పుగా విరాజిల్లుతున్న, గురు సార్వభౌముడు కొలువైన మంత్రాలయ క్షేత్రంలో శ్రీ రాఘవేంద్ర స్వామి వారి 355వ ఆరాధన మహోత్సవాలలో మధ్యారాధన పర్వం కన్నుల పండుగగా సాగింది. తెల్లవారుజాము నుంచే మఠంలో వేద మంత్రోచ్చారణల మధ్య విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ మఠం పీఠాధిపతి శ్రీ శ్రీ

సుబుధేంద్ర తీర్థ స్వామీజీ స్వహస్తాలతో మూల బృందావనానికి పాలు, పెరుగు, తేనె, క్షీరం, వివిధ ఫలాలు, డ్రైఫ్రూట్స్ తో మహా పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం నవరత్నాలు పొదిగిన బంగారు కవచాలతో బృందావనాన్ని స్వర్ణ శోభితంగా అలంకరించి, బెంగళూరు నుంచి తెచ్చిన సుగంధ పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం స్వర్ణ రథంపై శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రతిమను అధిష్టింపజేసి పండితుల వేదఘోష, మంగళ వాయిద్యాలు, భక్తుల రాఘవేంద్ర నామస్మరణ మధ్య ఆలయ ప్రాకారం చుట్టూ ఘనంగా ఊరేగించారు. రథంపై పీఠాధిపతి స్వామీజీ స్వయంగా నిలిచి భక్తులకు దర్శనమిచ్చారు.సంస్థాన పూజల్లో భాగంగా మూల రామదేవునికి కనకాభిషేకం, స్వర్ణాభరణ అలంకరణ నిర్వహించారు. సాయంత్రం యోగీంద్ర కళామండపంలో సంగీత, భరతనాట్య, కూచిపూడి కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో అప్రమేయ ఆచార్, కౌశిక్ కృష్ణాచార్, మఠం ఏ ఏ ఓ మాధవ శెట్టి ,మేనేజర్ ఎస్ కే శ్రీనివాసరావు ఇంజనీర్ సురేష్ కోనాపూర్, శ్రీ మఠం సహాయ మేనేజర్ ఐ.పి. నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ పీఆర్వో హోన్నళ్ళి వ్యాసరాజ్ ఆచార్, ప్రహ్లాద ఆచార్, గిరిరాజ్ ఆచార్, గుంజల్లి విజయీంద్రాచార్, మురళి స్వామి, గోపి, ద్వారపాలకులు ప్రకాష్ స్వామి, అనంత స్వామి, పవన్ స్వామి తదితరులు పాల్గొన్నారు. మహా రథోత్సవానికి ఏర్పాట్లు పూర్తి: సోమవారం ఉదయం 11 గంటలకు మఠం ముందు నుంచి రాఘవేంద్ర సర్కిల్ వరకు జరగనున్న మహా రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏ ఏ ఓ మాధవ శెట్టి,మఠం మేనేజర్ ఎస్.కె. శ్రీనివాసరావు, సిఐలు దస్తగిరి బాబు రామానుజులు ఎస్సై మల్లికార్జున తెలిపారు.

మోదీ 'మన్ కీ బాత్'కు
ఎమ్మిగనూరు అసెంబ్లీ బీజేపీ శ్రేణుల ఘన స్పందన...

దేశ ప్రగతి, ప్రజా సంక్షేమంపై ప్రధాని సందేశం స్ఫూర్తిదాయకం... బీజేపీ నేతలు

ఎమ్మిగనూరు,శివసూర్య,ఆగస్టు 30:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్ మోదీ గారి మనసులోని మాట' కార్యక్రమాన్ని ఎమ్మిగనూరులోని భారతీయ జనతా పార్టీ పట్టణ అసెంబ్లీ కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆసక్తిగా వీక్షించారు. దేశ ప్రజలతో నేరుగా మమేకమవుతూ, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, యువత, మహిళలు, రైతులు, స్వదేశీ ఉత్పత్తులు తదితర అంశాలపై ప్రధాని మోదీ అందించే సందేశం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని నాయకులు పేర్కొన్నారు. సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ మాట్లాడుతూ, 'మన్ కీ బాత్' కేవలం ఒక రేడియో కార్యక్రమం మాత్రమే కాదని, దేశంలోని సామాన్య ప్రజల విజయాలు, ప్రతిభ, సేవా స్ఫూర్తిని దేశవ్యాప్తంగా పరిచయం చేసే వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.దేశ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. 'దేశం ముందు... పార్టీ తర్వాత.. వ్యక్తి చివర' అనే భావనతో ప్రతి కార్యకర్త ప్రజాసేవలో ముందుండాలని వారు సూచించారు.కార్యక్రమంలో మాజీ కో-కన్వీనర్ నరసింహులు, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, సీనియర్ నాయకులు బీఎన్ఎల్ నారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు సురేంద్ర, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పద్మావతి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పరశురాముడు, మండల ఉపాధ్యక్షులు రామలింగాడు, బీజేవైఎం మండల అధ్యక్షులు వీరేష్, పట్టణ సీనియర్ నాయకులు రంగాస్వామి, శివ, తిమ్మప్ప, రంగాస్వామి నాయుడు, ఈరన్న, సీనియర్ నాయకులు మురవాణి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్దీపురంలో ఘనంగా శ్రీరామ హృదయ
కార్యక్రమం రామనామస్మరణతో మార్మోగిన పర్దీపురం

అలంపూర్, శివసూర్య ఆగస్టు 30: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజా మున్సిపాలిటీ 9వ వార్డు పర్దీపురం గ్రామంలో శ్రీరామ హృదయ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి, చిన్న జీయర్ స్వామివారి చిత్రపటాలను కలశాలతో ఘనంగా ఊరేగిస్తూ, భక్తులు "శ్రీరామ జయరామ జయ జయ రామ" అంటూ నామస్మరణ చేశారు. భక్తి గీతాలు, శ్రీరామ నామస్మరణతో కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తాదులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు సనాతన ధర్మ విలువలు, ఆధ్యాత్మిక జీవన విధానం, శ్రీరామ నామస్మరణ ప్రాముఖ్యతపై భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని, కుటుంబాల్లో భక్తి, ధర్మం, సంస్కారాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పర్దీపురం గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామస్మరణలో భక్తి పరవశులయ్యారు.

దాబా ప్రారంభోత్సవంలో
పంచామృతాభిషేకం నిర్వహించిన చక్రవర్తి చార్యులు

గద్వాల, శివసూర్య,ఆగస్టు 30: జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని మేడికొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి దాబా ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ముఖ్య అతిథిగా హాజరై దాబా ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా దాబా ప్రాంగణంలోని శ్రీకృష్ణుడి విగ్రహానికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహాలక్ష్మి దాబాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ మహాలక్ష్మి దాబా నిర్వాహకులు ధర్మబద్ధంగా, నాణ్యమైన సేవలతో వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు. వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెంది, శ్రీకృష్ణుడు, మహాలక్ష్మి అమ్మవారి అనుగ్రహంతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు.అనంతరం కార్యక్రమానికి హాజరైన యజమానులు, భక్తులు, అతిథులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉరుకుండు నర్సింహులు, సింధనూర్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొని మహాలక్ష్మి దాబా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

యువత రాజకీయాల్లోకి రావాలి ప్రజా సమస్యల పరిష్కారంలో యువత కీలక పాత్ర పోషించాలి: జింక వేణు

ములుగు ఆగస్టు 30 యువత రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషించాలని జింక వేణు పిలుపునిచ్చారు. నేటి సమాజంలో యువతకు అపారమైన శక్తి, ఆలోచనా సామర్థ్యం ఉందని, ఆ శక్తిని సమాజ అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జింక వేణు మాట్లాడుతూ.. రాజకీయాలు కేవలం పదవులు, అధికారం కోసం మాత్రమే కాకుండా ప్రజలకు సేవ చేసే వేదికగా ఉండాలని అన్నారు. యువత గ్రామస్థాయి నుంచి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. నిరుద్యోగం, విద్య, వైద్యం, తాగునీరు, రహదారులు, మౌలిక వసతులు వంటి సమస్యలపై యువతకు అవగాహన ఉండాలని, ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. రాజకీయాల్లోకి వచ్చే యువత నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయాల్లో యువత ప్రాతినిధ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని జింక వేణు పేర్కొన్నారు. యువత సోషల్ మీడియాకు మాత్రమే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. "పదవి కోసం రాజకీయాల్లోకి రావద్దు.. ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి రావాలి. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి పనిచేసే యువ నాయకత్వం నేటి సమాజానికి అవసరం" అని జింక వేణు అన్నారు. ప్రతి గ్రామం నుంచి యువత ప్రజాసేవలోకి వచ్చి సమాజ అభివృద్ధికి తమవంతు కృషి చేయాలని, యువతలో ఉన్న నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. యువత ముందుకు వస్తేనే రాజకీయాల్లో కొత్త ఆలోచనలు, కొత్త మార్పులు సాధ్యమవుతాయని జింక వేణు తెలిపారు.

సత్తుపల్లి ఏరియాలో సంక్షేమ పథం - నూతన క్లబ్ ను ప్రారంభించిన సింగరేణి సంచాలకుడు

సత్తుపల్లి ఆర్ సి / ఆగస్టు 30సింగరేణి సత్తుపల్లి ప్రాంతంలోని పి.వి.ఎన్.ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన క్లబ్ మరియు సముదాయ భవనాన్ని సింగరేణి సంస్థ ప్రణాళిక మరియు ప్రాజెక్టుల సంచాలకుడు శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి ప్రాంత సాధారణ నిర్వాహకుడు శ్రీ ఎస్. వెంకట చారి సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సంచాలకుడు శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ – సింగరేణి కార్మికుల, ఉద్యోగుల మరియు వారి కుటుంబ సంక్షేమానికియాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్మికుల మానసిక ఉల్లాసానికి,వ్యాయామానికి ఈ క్లబ్ తోడ్పడుతుందని, కాలనీవాసులు తమ కుటుంబ, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించుకోవడానికి ఈ నూతన సముదాయ భవనం ఎంతగానోఉపయోగపడుతుందనిపేర్కొన్నారు.సభాధ్యక్షులు, సాధారణ నిర్వాహకుడు ఎస్.వెంకటచారిమాట్లాడుతూ – పి.వి.ఎన్.ఆర్ కాలనీవాసులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాంత ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

ఇటీవల మరణించిన వ్యక్తి కుటుంబానికి శ్రీనగర్ గ్రామస్తుల ఆర్థిక సాయం

20,500 ఆర్థిక సహాయం అందజేత -- కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులు

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 30: మల్లంపల్లి మండలంలోని శ్రీనగర్ గ్రామంలో మృతి చెందిన అజ్మీరా రాములు కుటుంబాన్ని గ్రామస్తులు పరామర్శించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రాములు మృతితో విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన గ్రామస్తులు, తమ వంతు సహాయంగా రూ.20,500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాములు మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఆర్థిక సహాయం ద్వారా కుటుంబానికి కొంతమేర ఉపశమనం కలిగించడంతో పాటు, వారికి మనోధైర్యం కల్పించేందుకు గ్రామస్తులంతా ఐక్యంగా ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. అజ్మీరా రాములు కుటుంబానికి అవసరమైన సమయంలో స్పందించి ఆర్థిక సహాయం అందించిన గ్రామస్తుల సేవాభావాన్ని పలువురు అభినందించారు. కష్టకాలంలో తోటి మనిషికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయానికి తమ వంతు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ అజ్మీరా రాములు కుటుంబ సభ్యులు, శ్రీనగర్ గ్రామస్తులు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. "ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత" అని గ్రామస్తులు పేర్కొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి జిల్లా అధ్యక్షులు శానూర్ బాబ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు 30 ఆలేరు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ

జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నాడు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని,కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకొవాలని,జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని,విధి నిర్వహణలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు 20 లక్షలతో ఎక్స్గ్రేషియా మరియు ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని,జర్నలిస్టులపై దాడులు జరగకుండా జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసి, టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి మల్లేశం, ఆలేరు మండల అధ్యక్షులు సిద్ధులు, బీబీనగర్ మండల అధ్యక్షులు మహేష్, గుండాల మండల అధ్యక్షులు నరేష్, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు రాజు, తుర్కపల్లి మండల అధ్యక్షులు బురాన్, నరసింహా రవి పాల్గొన్నరు

యూత్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమంలో చైర్ పర్సన్ బీజని బాలమణి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆగస్టు 30 ఆలేరు పట్టణం బస్టాండ్ వెనుక సుభాష్ నగర్ కాలనీలో ప్రభాకర్ హాస్పిటల్ పక్కన మేరా యువభారత్ యాదాద్రి భువనగిరి–తెలంగాణ వారి సహకారంతో,మెగా సుభాష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూత్ డెవలప్మెంట్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బీజన బాలమణి భాస్కర్ పాల్గొని యువతకు ఉపయోగపడే ఓపెన్ జిమ్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని,ఆలేరు ప్రజలకు ఉపయోగపడే పాఅర్కును అభివృద్ధి పరచడానికి కూడా సహకరిస్తానని తెలిపారు,ఆఆలేరు మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి మహేష్ మాట్లాడుతూ యువజన సంఘాలకు వారు నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. మేర యువభారత్ నుంచి యువజన సంఘాలకు అందించే సహకారం గురించి,వారు చేపట్టే కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ బాలరాజు గౌడ్ పాల్గొని యువత మంచి మంచి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మెగా సుభాష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పూలశ్రావణ్ , బజరంగ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బరిగె వెంకట్ గణేష్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ ,యువ యూత్ ప్రతినిధులు రమేష్ ,వంశి ,వివిధ యువజన సంఘాల సంఘాల చింతల నాగరాజు ,జీవన్ ,పరుష నాగరాజు , కార్తీక్ ,ముక్క వికాస్,టింకు, నిఖిల్, మరియు వివిధ యువజన సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సత్తుపల్లి ఏరియాలో సంక్షేమ పథం - నూతన క్లబ్ ను ప్రారంభించిన సింగరేణి సంచాలకుడు

సత్తుపల్లి ఆర్ సి / ఆగస్టు 30(సింగరేణి సత్తుపల్లి ప్రాంతంలోని పి.వి.ఎన్.ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన క్లబ్ మరియు సముదాయ భవనాన్ని సింగరేణి సంస్థ ప్రణాళిక మరియు ప్రాజెక్టుల సంచాలకుడు శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సత్తుపల్లి ప్రాంత సాధారణ నిర్వాహకుడు శ్రీ ఎస్. వెంకట చారి సభాధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సంచాలకుడు శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ – సింగరేణి కార్మికుల, ఉద్యోగుల మరియు వారి కుటుంబ సంక్షేమానికియాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. కార్మికుల మానసిక ఉల్లాసానికి,వ్యాయామానికి ఈ క్లబ్ తోడ్పడుతుందని, కాలనీవాసులు తమ కుటుంబ, సాంస్కృతిక కార్యక్రమాలునిర్వహించుకోవడానికి ఈ నూతన సముదాయ భవనం

ఎంతగానోఉపయోగపడుతుందనిపేర్కొన్నారు.సభాధ్యక్షులు, సాధారణ నిర్వాహకుడు ఎస్.వెంకటచారిమాట్లాడుతూ – పి.వి.ఎన్.ఆర్ కాలనీవాసులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని, కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాంత ప్రాజెక్టు అధికారులు, వివిధ విభాగాల అధిపతులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

పల్లెల్లో నివాస చట్టానికి తూట్లు.. విధులకు ఎగనామం పెడుతున్న గ్రామ పంచాయతీ కార్యదర్శులు!

సెక్షన్ 43..8 నిబంధనలను బేఖాతరు చేస్తూ పట్టణాలకే పరిమితం.. స్పందించాలని ప్రజల డిమాండ్

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆగస్టు 30 ప్రతినిధి దుర్గం శరత్ చంద్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పలు మండలాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ నిబంధనలను, చట్టాలను పూర్తిగా తుంగలో తొక్కుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన కార్యదర్శులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ, తమ విధులను గాలికి వదిలేస్తున్నారు. నిబంధనల ప్రకారం గ్రామ పంచాయతీలలో విధులు నిర్వర్తించే కార్యదర్శులు అదే గ్రామంలో విధిగా నివాసం ఉండాలి. అయితే, ఉమ్మడి జిల్లాలోని చాలా గ్రామాల్లో ఈ నిబంధన ఎక్కడా అమలు కావడం లేదు. కార్యదర్శులంతా స్థానికంగా ఉండకుండా, పట్టణ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తూ తమకిష్టమొచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారు.?తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 43..8 ప్రకారం గ్రామ పంచాయతీ సమర్థవంతమైన నిర్వహణ కొరకు కార్యదర్శి తప్పనిసరిగా అదే గ్రామ పంచాయతీ పరిధిలో నివాసం ఉండాలని స్పష్టంగా పేర్కొంటోంది. కానీ, ఈ చట్టాన్ని పాటించాల్సిన అధికారులే స్వయంగా ఉల్లంఘిస్తున్నారు. ఉదయం పూట ఎప్పుడెప్పుడో వచ్చి, తూతూమంత్రంగా సంతకాలు పెట్టి మళ్లీ ఇళ్లకు చేరుకోవడం పరిపాటిగా మారింది. నెల నెలా ప్రభుత్వ ఖజానా నుంచి పూర్తిస్థాయి వేతనాలు తీసుకుంటున్న వీరు, ప్రజల సమస్యలను మాత్రం కన్నెత్తి కూడా చూడటం లేదనే తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.?పల్లెల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, వీధిదీపాలు మరియు ఇతర అత్యవసర సమస్యలు తలెత్తినప్పుడు గ్రామస్తులు ఎవరిని సంప్రదించాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు లేదా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు పంచాయతీ కార్యాలయానికి వెళితే కార్యదర్శులు ఎప్పుడూ అందుబాటులో ఉండటం లేదని ప్రజలు వాపోతున్నారు. తమ సమస్యలను గాలిలో వదిలేసి, బాధ్యత లేకుండా పనిచేస్తున్న ఇలాంటి అధికారుల వల్ల పల్లెల్లో అభివృద్ధి కుంటుపడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.?ఇప్పటికైనా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత జిల్లా పంచాయతీ రాజ్ డిపిఓ అధికారి స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టాలని చుట్టుపక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు. సమయపాలన పాటించకుండా, స్థానికంగా నివాసం ఉండకుండా ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేస్తున్న నిర్లక్ష్యపు కార్యదర్శులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

ఘోరం: నిండు గర్భిణికి తప్పని ఎడ్లబండి ప్రయాణం.. అంబులెన్స్‌కు నోచుకోని ఆదివాసి గూడేలు!

రోడ్లు లేక అల్లాడుతున్న గిరిజన గ్రామాలు.. ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులపై వ్యక్తమవుతున్న ఆగ్రహం

సిర్పూర్ (టి), ఆగస్టు 30 (కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అభివృద్ధి అట్టడుగు వర్గాలకు, మారుమూల గిరిజన గూడేలకు ఎంత దూరంలో ఉందనేదానికి నిలువెత్తు నిదర్శనమిది. స్వాతంత్ర్యం వచ్చి అమృత మహోత్సవాలు జరుపుకుంటున్న ఈ ఆధునిక కాలంలోనూ, ఒక బాలింత మహిళ వైద్యశాల నుండి ఇంటికి వెళ్లేందుకు అంబులెన్స్ కాక ఏకంగా ఎడ్లబండిని ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందంటే మన పాలన వ్యవస్థ ఎంత దయనీయ స్థితిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సిర్పూర్ (టి) నియోజకవర్గం, కాగజ్ నగర్ మండలంలోని గిరిజన గ్రామాలైన చిన్నమాలిని నుండి మాణిక్ పటార్ వరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడం వల్ల సామాన్యుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అసలేం జరిగిందంటే..

కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల ఆస్పత్రిలో ప్రసవం (డెలివరీ) అయిన సుర్పం భీం బాయి అనే బాలింత మహిళను కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువచ్చే క్రమంలో ఈ దారుణ పరిస్థితి ఎదురైంది. వాంకిడి నుండి కాగజ్ నగర్ మీదుగా, వయా సిర్పూర్ (టి) సరిహద్దుల గుండా మాలిని వరకు ఆమెను ఎలాగోలా చేర్చారు. అయితే, అక్కడి నుంచి అసలు సమస్య మొదలైంది. చిన్నమాలిని నుంచి మాణిక్ పటార్ గూడేనికి వెళ్లేందుకు కనీసం కాలిబాట రోడ్డు కూడా సరిగ్గా లేకపోవడంతో, చివరకు అత్యవసర సమయాల్లో రావాల్సిన అంబులెన్స్ కూడా ఆ ప్రాంతానికి రాలేని పరిస్థితి తలెత్తింది. చేసేది లేక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆ బాలింతను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఎడ్లబండిని ఆశ్రయించాల్సి వచ్చింది. ప్రసవ వేదనతో అప్పుడే పుట్టిన బిడ్డతో ఉన్న ఆ తల్లిని ఎడ్లబండిపై ఊళ్లోకి తీసుకువెళ్తున్న దృశ్యాలు చూసేవారి కంటతడి పెట్టించాయి.

అధ్వానంగా గిరిజన గూడేల రహదారులు..

ఈ ప్రాంతంలోని ఆదివాసి గిరిజన గ్రామాల పరిస్థితి అత్యంత దయనీయంగా, దయనీయ స్థితిలో ఉందని స్థానికులు వాపోతున్నారు. చిన్నమాలిని, పెద్దమాలిని, మేడిపల్లి, మాణిక్ పటార్ తదితర గిరిజన గ్రామాలకు నేటికీ మోటార్ వెహికల్స్, వాహనాలు వెళ్లేందుకు సరైన రోడ్లు కరువయ్యాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఈ గ్రామాలతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు పూర్తిగా తెగిపోతాయి. చిన్నపాటి అనారోగ్యం వచ్చినా, పురిటి నొప్పులు వచ్చినా గర్భిణులను ఆస్పత్రులకు తరలించడానికి స్ట్రేచర్లపై మోసుకుపోవాల్సిన లేదంటే ఇలా ఎడ్లబండ్లను నమ్ముకోవాల్సిన దుస్థితి ఏడాదంతా కొనసాగుతూనే ఉంది. రోడ్డు మార్గం సరిగా లేక సమయానికి వైద్యం అందక మార్గమధ్యంలోనే ఎంతో మంది నిండు ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు నిత్యకృత్యంగా మారుతున్నాయని ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులపై తీవ్ర ఆగ్రహం:

ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మాత్రం కనీసం కన్నెత్తి కూడా చూడటం లేదని రాజ్ గొండ్ సేవా సమితి కాగజ్నగర్ డివిజన్ నాయకులు సుర్పం మారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్ల సమయంలో గ్రామాల చుట్టూ ప్రదక్షిణ చేసే నాయకులు, గెలిచాక గిరిజనుల బతుకులను గాలికొదిలేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. కాగజ్ నగర్ మండలంలోని పెద్దమాలిని, చిన్నమాలిని అలాగే సిర్పూర్ (టి) మండలం మేడిపల్లి, మాణిక్ పటార్ గిరిజన గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన పక్కా రోడ్లు నిర్మించాలని, రవాణా సౌకర్యాలు కల్పించి అభం శుభం తెలియని ఆదివాసి గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడాలని రాజ్ గొండ్ సేవా సమితి తరపున ప్రభుత్వానికి తీవ్ర హెచ్చరికతో కూడిన విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో గిరిజనులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

తుడుం దెబ్బ బెజ్జూర్ మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.

కొమురంభీం జిల్లా ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి ఆధ్వర్యంలో

మండల అధ్యక్షుడిగా తిరుపతి.. ఉపాధ్యక్షుడిగా బిక్షపతి

ఆదివాసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా ప్రశాంత్

బెజ్జూర్, ఆగస్టు 30 :కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో ఆదివారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి (తుడుం దెబ్బ) మండల కమిటీ ఎన్నికలు నిర్వహించారు. కొమురంభీం జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ బెజ్జూర్ మండల అధ్యక్షుడిగా తిరుపతి, ఉపాధ్యక్షుడిగా బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అదేవిధంగా మండల ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా వినోద్, ప్రధాన కార్యదర్శిగా మధుకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం చిన్నన్న, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆదివాసీ విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి తొర్రెం చిరంజీవి మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ యువత, విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన కోసం నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో ఆదివాసీ పెద్దలు, వివిధ గ్రామాలకు చెందిన గిరిజనులు, నాయకులు, విద్యార్థి సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నాయకులు, ఆదివాసీ పెద్దలు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల సాధన కోసం మరింత చురుకుగా పనిచేస్తామని సభ్యులు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమల్లరాజయ్యను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

మానకొండూర్ ఆగస్టు 30 ప్రతినిధి గోపు మహిపాల్ రెడ్డి మానకొండూర్ మండలం పచ్చునూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోమల్ల రాజయ్య ఇటీవల శస్త్రచికిత్స జరగడంతో ర వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ రసమయి బాలకిషన్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, గ్రామ సర్పంచ్ పారునంది కేశవ్, శ్రీనివాస్ నగర్ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కలకుంట్ల రంజిత్, గ్రామ శాఖ అధ్యక్షులు రామంచ ప్రవీణ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల శ్రీను,పూసల రంగస్వామి,బొల్లం శశి,కల్వల రవి, సీత ఎల్లయ్య, పిన్నింటి లింగారెడ్డి, పిన్నింటి మోహన్ రెడ్డి, కల్వల ప్రవీణ్, ననవేని అరవింద్, పల్లె అంజి రెడ్డి గోపు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బొందలవాడలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

ఉదారత చాటుకున్న వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్

ఆలం వెంకట నరసానాయుడు

నార్వల,ఆగస్టు 30నార్వల మండలం బొందలవాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు భారీ విరాళాన్ని ప్రకటించారు.విగ్రహ ఏర్పాటు ఖర్చుల నిమిత్తం ఆయన రూ. 1,00,000 (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు గారు మాట్లాడుతూ..సమాజానికి వాల్మీకి మహర్షి అందించిన సేవలు,ఆయన ఆదర్శాలు చిరస్మరణీయమని కొనియాడారు.కేవలం ఈ విరాళమే కాకుండా,గ్రామంలో ప్రతిష్ఠించబోయే వాల్మీకి విగ్రహ కొనుగోలుకు అయ్యే పూర్తి మొత్తాన్ని (అమౌంట్) కూడా తానే స్వయంగా భరిస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ చూపిన ఉదారతకు,వారి సేవా గుణానికి బొందలవాడ గ్రామంలోని వాల్మీకి సోదరులు,గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.విగ్రహ ఏర్పాటుకు ఇంతటి పెద్ద సాయం అందించడం పట్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

నారాయణపేట జిల్లాలో జింకల మంద వల్ల, ఆరు మండలాల రై తులకు అపారమైన నష్టం.

నారాయణపేట జిల్లా ప్రతినిధి 3 0 నారాయణపేట జిల్లాలో రైతుల బాధ వినికిడి పట్టించుకు నే నా యకుడే లేడని,భారతీయ కిసాన్ సంఘం రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబాఅన్నారు. ఈ సందర్భంగా వెంకోబా మాట్లా డుతూ....ప్రభుత్వం దృష్టికి ఎన్ని మార్లు తెలిపిన పెడచెవిన పెడు తుంది, పంట నష్టపోయిన రైతు ల బాధ గోడు ప్రభుత్వానికి పట్ట దు, గతం లో భారతీయ కిసాన్ సంగం ఆధ్వర్యం లో ఐదు రోజు లు మక్తల్ మండలం తహసిల్దార్ కార్యాలయం నందు నిరాహార దీ క్ష చేసి,ప్రభుత్వానికి విన్నవించిన కనికరం రాని అధికారులు, సాక్షా త్తు నారాయణ పేట జిల్లా ఐదు మంది కలెక్టర్ల దృష్టికి తెచ్చిన ఈ రోజు వరకున్యాయం జరగడంలే దు.భారతీయ కిసాన్ సాంగ్ఆధ్వ ర్యంలో జిల్లా అడవి శాఖ ఫారెస్ట్ అధికారుల కార్యాలయం ముం దు నిరాహార దీక్ష, ఆందోళన వం టావార్పు కార్యక్రమం చేసిన, ఎ లాంటి చర్యలు తీసు కోలేదు. ఏ రైతు పంట వేసిన,పండిన పంట గింజలు ఇంటికి తీసుకురావడం లేదు, ఇట్టి విషయాన్ని గతంలో కేంద్ర మంత్రుల పర్యటన భాగం గా రైతులందరూ ఇదే జింకల బా ధ నుండి రక్షించండి, ఈ ప్రాంతం నుండి తరలించండి, అన్న విష యాన్ని పాదయాత్ర చేపట్టిన కేం ద్రమంత్రి కిషన్ రెడ్డికి,ఈ ప్రాంతం లో పాదయాత్రలో పర్యటించిన రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక మంత్రి శ్రీహ రి కి వినతి పత్రాల ద్వారా ఫిర్యా దు చేసిన, ఫలితాలు లేకుండ పో వడం జరిగింది. జింకల మంద వ ల్ల పంటలు నష్టపోయిన రైతుల కు నష్ట పరిహారం ఇవ్వాలని, చా లాసార్లు ఆందోళన చేయడం జరి గింది.అధికారుల నిర్లక్ష్యంవల్లపం టలు పండించే రైతుల కు శాపం గా మారడం జరిగింది.మొన్న సా క్షాత్తు స్థానిక మంత్రివారిలే ఆందో ళనకు గురి కావడం జరిగింది.భా రతీయ కిసాన్ సంఘం రాష్ట్ర క మిటీ అధ్యక్షుల రంగారావుఆధ్వ ర్యంలో రాష్ట్ర అటవీ శాఖ కమిష నర్, అధికారులను కలవడం జరి గింది, పంటలు పండించాలన్న రై తాంగ బాధలు అడవి శాఖ అధి కారులకు విన్నవించడం జరిగిం దని,రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెం కోబ తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు అభినందనలు .. రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి..

పోలవరం ఆగస్టు 29(అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం రాష్ట్ర క్రీడా ప్రాధికార చైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్థానిక ఎమ్మెల్యే పాల్గొన్నారు.క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపుతూ, విజేతలకు బహుమతులు అందజేసి వారిని అభినందించడం ఎంతో స్ఫూర్తిదాయకం. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రమశిక్షణ, పట్టుదల, కృషి ఎంతో ముఖ్యమైనవి. నేటి విజేతలు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ,జాతీయ, క్రీడలో విజేతలుగా నిలిచినవారికి సుమారు 8 కోట్ల రూపాయలు అందజేయడం జరిగింది. అలాగే ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం క్రీడంధ్రప్రదేశ్ గా మార్చేందుకు క్రీడా కారులకు ప్రోత్సహించేందుకు విజేతలకు అందిరికీ 90 లక్షల కేటాయించి వారి ఖాతా జమ చేయడం జరిగింది..

కళ్యాణదుర్గం మండల పరిధిలో కేబుల్ తీగల చోరీలు.

రైతుల బెంబేలు వరుస ఘటనలతో స్థానికుల్లో కలవరం

గరుడావపురంలో స్టార్టర్ పెట్టెకు అమర్చిన కేబుల్‌ను కత్తిరించారిలా..

కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 30 వ్యవసాయ క్షేత్రాల్లోని బోరుబావులకు అమర్చిన కేబుల్ తీగలు, స్టార్టర్ పెట్టెలోని పరికరాలు వరుసగా చోరీలకు గురవుతున్నాయి. ఒక వైపు అరకొరగా ఉన్న నీటితోనే పంటలను సాగు చేసుకుంటే.. మరో వైపు ఈ చోరీలు అన్నదాతలను ఆందోళనలోకి నెట్టేస్తున్నాయి. రూ.లక్షలు ఖర్చు చేసి బోరు బావుల మోటార్లకు కేబుళ్లు అమర్చినవి అపహరిస్తున్నారు. పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా.. నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇటీవల జరిగిన సంఘటనలు.. భట్టువానిపల్లిలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న పంచాయతీ బోరుబావికి అమర్చిన 30 మీటర్ల కేబుల్ తీగను ఎత్తుకెళ్లారు. భట్టువానిపల్లిలో వ్యవసాయ క్షేత్రంలో బోరుబావులకు అమర్చిన పెద్దన్నకు చెందిన 30 మీటర్లు, శీనప్ప తోటలో 20 మీటర్లు, నాగభూషణకు చెందిన 30 మీటర్ల కేబుల్ తీగలు చోరీ చేశారు. వర్రిలో పెద్దన్న తోటలో 30 మీటర్లు, మధుకు చెందిన 25 మీటర్లు, నాగభూషణకు చెందిన 40 మీటర్ల కేబుల్ తీగలను కత్తిరించుకెళ్లారు. గరుడాపురంలో రైతు బసవరాజుకు చెందిన రూ.25వేలు విలువ చేసే స్టార్టర్ పెట్టెలోని పరికరాలు, రూ.15వేలు విలువ చేసే 10 మీటర్ల కేబుల్ తీగ చోరీ జరిగింది. ఇదే విధంగా ఆయా గ్రామాల్లో 10 రోజుల వ్యవధిలోనే దాదాపుగా 25 మంది రైతులకు చెందిన వ్యవసాయ క్షేత్రాల్లో చోరీలు జరిగినట్లు బాధితులు వాపోయారు. చీకటి పండిందంటే చాలు ఎవరి తోటలో ఏం మాయం అవుతాయోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.ప్రత్యేక నిఘా ఉంచాం.. గంగాధర, ఎస్సై.కళ్యాణదుర్గం గ్రామీణం వ్యవసాయ క్షేత్రాల్లో పలు చోట్ల దొంగతనాలు జరుగుతున్నాయి. బాధితుల నుంచి ఫిర్యాదులు అందాయి. ప్రత్యేక నిఘా ఉంచాం. రాత్రివేళల్లో గస్తీ ఉంచుతాం. మరింత నిఘా పెంచి కట్టడి చేసేలా చర్యలు తీసుకుంటాం.

197 పల్లెల్లో.. దాహం కేకలు రెడ్‌జోన్‌లో 11 ఆవాస ప్రాంతాలు

చేతిపంపులు: 4277 భూగర్భ జలమట్టం: 15.66 మీటర్లలో

కళ్యాణదుర్గంపతినిధి బి గోవిందు ఆగస్టు 30 తీవ్ర వర్షాభావ పరిస్థితులతో జిల్లాలో దాహం కేకలు మిన్నంటాయి. వర్షాకాలంలోనూ 197 గ్రామాల్లో ప్రజలు గొంతు తడుపుకొనేందుకు అల్లాడాల్సి వస్తోంది. ఇప్పుడే ఇలా ఉంటే.. ముందు ముందు పరిస్థితి ఏమిటో అన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమవుతుండగా.. సాగునీటి సంగతి దేవుడెరుగు? అనుకుంటూ.. ముందుగా తాగునీటి కొరతను అధిగమించడంపై యంత్రాంగం దృష్టిసారించింది.గ్రామాలవారీగా.. తీవ్రం(రెడ్): 11 మధ్యస్థం(ఎల్లో): 164తక్కువ(ఆరెంజ్): 22 పర్వాలేదు(గ్రీన్): 829 జిల్లాలో 4,277 చేతిపంపులు ఉంటే.. 4,269ల్లో నీరు లభిస్తున్నట్లు పంచాయతీరాజ్ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. వీటిని సచివాలయ ఉద్యోగులకు దత్తత ఇవ్వడంతో పాటు మరమ్మతులు, ఇతరత్రా అవసరాల కోసం రూ. 4.6 కోట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ ఆనంద్ చెబుతున్నా.. క్షేత్రంలో ఆ సన్నద్ధత కనిపించడం లేదనే మాట వినిపిస్తోంది. 1026 గ్రామాలు ఉంటే.. జిల్లాలోని 577 పంచాయతీల పరిధిలో 1026 గ్రామాలు ఉంటే.. 829 పల్లెల్లో తాగునీటి కొరత లేదని నిర్ధారించారు. మిగిలిన 197 చోట్ల ఏదో ఒక రూపంలో సమస్య ఏర్పడుతున్నట్లు గుర్తించారు. ఇందులోనూ 11 ఆవాస ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాయదుర్గం ప్రాంతంలోనే.. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో.. రాయదుర్గం, శింగనమల, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో నీటి సమస్య అధికంగా ఉంది. రెడ్‌జోన్‌లో 11 పల్లెలు ఉంటే.. రాయదుర్గంలోనే ఏకంగా పది ఉండటం ఆందోళన కలిగిస్తోంది. గుమ్మఘట్టలో 6, డి.హీరేహాళ్, కణేకల్లులో రెండేసి, గుంతకల్లులో ఒకటి చొప్పున ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది పాతాళంలో జలం జిల్లాలో ప్రస్తుతం సగటు నీటిమట్టం 15.66 మీటర్లలో ఉండగా– గత ఏడాది ఇదే తేదీ నాటికి 10.84 మీటర్లలో ఉంది. ఇప్పుడు ఎనిమిది మండలాల్లో పాతాళంలోకి వెళ్లింది. శెట్టూరులో 44.14, యాడికిలో 36.44, కళ్యాణదుర్గంలో 35.16, కుందుర్పిలో 28.11 , పుట్లూరులో 26.97, కణేకల్లులో 20.52, డి.హీరేహాళ్‌లో 19.48, రాయదుర్గంలో 18.72 మీటర్లలో నీటిమట్టం ఉంది.

కార్యకర్తలకు అండగా.. ప్రజలతో మమేకంగా.. వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యంగా

కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 30 కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం ఆపిలేపల్లి గ్రామానికి చెందిన అంగడి ఉషారాణి--రామకృష్ణ దంపతుల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గంలోని సిరి కన్వెన్షన్ హాల్లో జరిగిన వారి కుమార్తె ఈషారాణి--సూర్య వివాహ

వేడుకకు వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతులకు సుఖసంతోషాలతో కూడిన వైవాహిక జీవితం కలగాలని ఆకాంక్షించారు. పార్టీ పదవికి మాత్రమే పరిమితం కాకుండా.. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజల ప్రతి కుటుంబ కార్యక్రమంలో ఆత్మీయంగా భాగస్వామి కావడం మాజీ ఎంపీ డా. తలారి రంగయ్య. ప్రత్యేకత. కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, జిల్లాలో వైఎస్సార్‌సీపీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న డా. తలారి రంగయ్య నాయకత్వం పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్ని అందిస్తోంది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ మాజీ ఎంపీ, సమన్వయకర్త డా. తలారి రంగయ్య గారు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ప్రజలతో మమేకం. కార్యకర్తలకు అండ. వైఎస్సార్‌సీపీ బలోపేతమే లక్ష్యం!

దేశాల భూపాల్ ఆర్టిఐ కమిషన్ ఆదేశాలను తుంగలో తొక్కిన రెవెన్యూ అధికారులు: ఆర్టిఐ చట్టాన్ని అపహాస్యం పట్టిస్తున్న వైనం!

దేశాల భూపాల్ ఆర్టిఐ కమిషన్ అధికారి ఆదేశాలను పట్టించుకోని కౌటాల కాగజ్ నగర్ రెవెన్యూ ఆఫీస్ లోని పిఐఓ అధికారులు.

ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 30 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ స్ఫూర్తిని రెవెన్యూ అధికారులు తీవ్రంగా అపహాస్యం పట్టిస్తున్నారు. సమాచార హక్కు చట్టం కింద పౌరులకు చట్టబద్ధంగా అందాల్సిన సమాచారాన్ని నిరాకరిస్తూ, ఏకంగా రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ జారీ చేసిన ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్న వైనంపై సర్వత్రా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. కౌటాల మండలం, తాటి గ్రామానికి చెందిన నిరుపేద పౌరుడు దుర్గం శరత్ చంద్ర తనకు కావలసిన న్యాయమైన సమాచారం కోసం గత ఏడాది కాలంగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా అధికారుల గుండెల్లో కనికరం కరగడం లేదు.?ఈ వివాదానికి సంబంధించి పూర్వపరాలను పరిశీలిస్తే, బాధితుడు శరత్ చంద్ర గత ఏడాది ఆగస్టు 2025లో కౌటాల మరియు కాగజ్ నగర్ మండల తాహసిల్దార్ కార్యాలయాల్లోని ప్రజా సమాచార అధికారులకు (పిఐఓ) వేర్వేరుగా ఆర్టిఐ దరఖాస్తులను సమర్పించారు. చట్టబద్ధమైన గడువు ముగిసినప్పటికీ అధికారులు ఎలాంటి సమాచారాన్ని అందించకుండా కాలయాపన చేశారు. దీంతో చట్టం ప్రసాదించిన హక్కును ఉపయోగించుకుంటూ ఆయన కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మొదటి అప్పీళ్లు దాఖలు చేసినా అక్కడా న్యాయం జరగలేదు. ఎలాంటి స్పందన కరువవడంతో, ఈ ఏడాది ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో రెండవ అప్పీళ్లు దాఖలు చేయడం జరిగింది.ఈ కేసులను విచారించిన కమిషన్, కాగజ్ నగర్ కేసు నంబర్ 2500 మరియు కౌటాల కేసు నంబర్ 2497 పిఐఓలకు నోటీసులు జారీ చేసింది. గత ఆగస్టు 4న కౌటాల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన విచారణ సందర్భంగా సమాచార కమిషనర్ దేశాల భూపాల్ స్వయంగా స్పందించి, ఖచ్చితంగా పది రోజుల్లోగా దరఖాస్తుదారునికి పూర్తి సమాచారం అందించాలని మౌఖికంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అయితే, కమిషనర్ హెచ్చరికలను మరియు ఆదేశాలను కౌటాల మండల రెవెన్యూ కార్యాలయంలోని పిఐఓ అధికారి మరియు కాగజ్ నగర్ రెవెన్యూ కార్యాలయంలోని పిఐఓ అధికారి పూర్తిగా గాలికొదిలేశారు. బాధితుడు జీవనాధారాన్ని కోల్పోయి, ఒక్కొక్క కార్యాలయానికి మూడుసార్లు స్వయంగా వెళ్లి అధికారులను బ్రతిమలాడి కాళ్ళూ వేళ్ళూ పడినప్పటికీ వారు పట్టించుకోలేదు. “కమిషన్ అధికారి మాటకు విలువను ఇవ్వడం లేదు” అంటే ఈ అధికారుల అహంభావం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతోంది.?సమాచార హక్కు చట్టం-2005 సెక్షన్ 20(1) ప్రకారం బాధ్యులైన అధికారులపై రోజుకు రూ. 250 చొప్పున జరిమానా విధించాలని, సెక్షన్ 20(2) కింద కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని బాధితుడు కోరుతున్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న ఈ అధికారులపై కమిషన్ సత్వరమే స్పందించి, ఉచితంగా పూర్తి సమాచారాన్ని ఇప్పించి తక్షణ న్యాయం చేయాలని పౌర సమాజం డిమాండ్ చేస్తోంది.

నూతన వధూ వరులను ఆశీర్వదించిన బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి గారు

కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 30 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం ఆపిలేపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణప్ప గారి ఆహ్వానం మేరకు కూతురు ఈషా రాణి వెడ్స్ సూర్య ల వివాహానికి బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే కృష్ణ మూర్తి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. వీరితో పాటు..వైసీపీ నాయకులు సుదర్శన్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిపి శ్రీనివాసులు,కురాకులపల్లి మాజీ సర్పంచ్ చంద్ర, చంద్రశేఖర్ యాదవ్,ప్రభాకార్, కరిగానిపల్లి కిషోర్, లింగారెడ్డి, మాలేపల్లి తిమ్మరాజు, కంబాలపల్లి బాబురప్ప, కొత్తూరు,వీరేష్ యాదవ్,దొడగట్ట సూరి యాదవ్ లు ఉన్నారు. వారతిప్ప లో మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారులు తనిఖీలు ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ ప్రతినిధి మొగల్తూరు వారతిప్ప గ్రామంలో అక్రమ మైనింగ్ దందా జరుగుతుందని పలవసేన రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాటి బాబురావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా గనుల భూగర్భ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు జిల్లా గనుల భూగర్భ శాఖ అధికారి ఎస్ పీ కే మల్లేశ్వరరావు జి వెంకటేశ్వరరావు తో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామంలో మట్టి తవ్వకాలు మట్టి ని ల్వ ల పై పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ పి కే మల్లేశ్వరరావు మాట్లాడుతూ మైనింగ్ నిబంధనలకు లేకుండా మట్టి నిల్వ చెయ్యడం వంటివి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రెవెన్యూ భూములో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు లేదా మట్టి నిల్వ లు చేపట్టిన బాద్యుల పై పోలీసులు సహకారంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు తనిఖీ లో విఆర్ఓ సుజాత తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

వారతిప్ప లో మట్టి తవ్వకాలపై మైనింగ్ అధికారులు తనిఖీలు

ప్రతినిధి మొగల్తూరు వారతిప్ప గ్రామంలో అక్రమ మైనింగ్ దందా జరుగుతుందని పలవసేన రాష్ట్ర అధ్యక్షుడు కొల్లాటి బాబురావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా గనుల భూగర్భ శాఖ అధికారులు రెవెన్యూ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు జిల్లా గనుల భూగర్భ శాఖ అధికారి ఎస్ పీ కే మల్లేశ్వరరావు జి వెంకటేశ్వరరావు తో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామంలో మట్టి తవ్వకాలు మట్టి ని ల్వ ల పై పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ పి కే మల్లేశ్వరరావు మాట్లాడుతూ మైనింగ్ నిబంధనలకు లేకుండా మట్టి నిల్వ చెయ్యడం వంటివి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు రెవెన్యూ భూములో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు లేదా మట్టి నిల్వ లు చేపట్టిన బాద్యుల పై పోలీసులు సహకారంతో కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు తనిఖీ లో విఆర్ఓ సుజాత తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

దారుణం దారుణం దారుణం,

కళ్యాణ వర్గం మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట రోడ్డు లో ఉన్న జ్ఞాన భారతి ప్రైవేట్ స్కూల్లో వెట్టి చాకిరి చేస్తున్న యాజమాన్యం

కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు 30 లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ బలహీనవర్గాల ప్రాణం తీస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం దందా విద్యార్థుల చేత చదువుకు ప్రధాన్యత ఇవ్వకుండా స్కూలుకు సంబంధించిన టేబుల్ బెంచ్ లు మోయిస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం జ్ఞానభారతి స్కూల్ చైర్మన్ రమేష్ బాబు గారు విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ లక్ష రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్న జ్ఞాన భారతి సంస్థ విద్యార్థులను బానిసలు చేస్తున్న జ్ఞాన భారతి సంస్థ పై కఠినమైన చర్యలు విద్యాశాఖ తీసుకోకపోతే పెద్ద ఎత్తున జ్ఞాన భారతి యాజమాన్యం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం జ్ఞాన భారతి విద్యాసంస్థల చైర్మన్ రమేష్ బాబు గారికి ఫోన్ చేస్తే నీకు చేతనైన చేసుకొని బెదిరిస్తున్న వైన్యం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న జ్ఞానభారతి సంస్థలను సీజ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయవలసిందిగా ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

పేరుకే ప్రభుత్వ ఉపాధ్యాయులు..!

అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలలో.. చదువులు ప్రైవేటులోనా..?

కళ్యణదుర్గం గోవిందు ఆగస్టు 30రికార్డుల్లో తప్పులతో విద్యార్థుల తల్లిదండ్రుల అవస్థలుబ్రహ్మసముద్రం.ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు ప్రైవేటు విద్యా సంస్థల నిర్వహణలో ఉన్నారనే ఆరోపణలు, విద్యార్థుల అడ్మిషన్లు--రికార్డుల్లో అవకతవకలపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అడ్మిషన్లు నమోదు చేసి, ఇతరచోట్ల విద్యాబోధన నిర్వహిస్తున్నారని, ఇందుకు ఒక్కో విద్యార్థి నుంచి నెలకు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేస్తున్నారని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పేర్లు, అడ్మిషన్ నంబర్లు, పాత రికార్డుల నమోదులో పొంతన లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని వారు చెబుతున్నారు. టీసీలు, ఇతర విద్యా ధ్రువపత్రాల కోసం వెళ్లినప్పుడు రికార్డులు సరిగా లేవని చెప్పడంతో నెలల తరబడి పాఠశాలలు, విద్యాశాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోంచిరెడ్డిపల్లి పాఠశాలపై ఆరోపణలు బ్రహ్మసముద్రం మండలం గోంచిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో గతంలో చోటుచేసుకున్న వ్యవహారాలపైనా తల్లిదండ్రులు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో హెచ్ఎంగా పనిచేసిన వన్నూరు స్వామి హయాంలో విద్యార్థుల అడ్మిషన్లు, పాఠశాల రికార్డులు, నగదు లావాదేవీలకు సంబంధించి అవకతవకలు జరిగాయని కొందరు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని వారు కోరుతున్నారు. అధికారుల తీరుపై ఆవేదనబ్రహ్మసముద్రం మండలంలో రికార్డుల సమస్యలతో వందలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం నెలల తరబడి అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని వాపోతున్నారు. ఈ విషయంపై మండల విద్యాధికారి ఓబుళపతిని ఫోన్‌లో వివరణ కోరగా, తాను బిజీగా ఉన్నానని, సంబంధిత హెచ్ఎంలను అడగాలని సూచించినట్లు పత్రిక ప్రతినిధి తెలిపారు. సమస్యపై పూర్తిస్థాయి వివరణ ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.డీఈవో జోక్యంతోనే న్యాయం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ రికార్డులు, హాజరు వివరాలు, టీసీలు, ఇతర ధ్రువపత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు పాఠశాలల నిర్వహణలో ఉన్నారనే ఆరోపణలపైనా విచారణ జరపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.తమ పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన రికార్డుల్లో తప్పులు ఉంటే ఉన్నత విద్య, ఉద్యోగాల సమయంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి, తప్పులు ఎక్కడ జరిగాయో గుర్తించి, విద్యార్థుల రికార్డులను సరిచేసి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.డీఈవో న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం. జిల్లా విద్యాశాఖ అధికారి జోక్యం చేసుకుని తమకు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నామని బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. మండల విద్యాధికారి పనితీరుపై తమకు పలు అనుమానాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమస్యలపై వివరణ కోరేందుకు పాత్రికేయులు ఫోన్ చేసినా సరైన స్పందన లభించని పరిస్థితి ఉంటే, సామాన్య ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి ఎలా తీసుకెళ్లగలరని ప్రశ్నించారు. తమ పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని విలేకరుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న డా. తలారి రంగయ్య

కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 30 అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం సెట్టూరు మండలం మాజీ ఎంపీపీ యాటకల్లు గ్రామంలో రామబీమప్ప అల్లుడు ధనంజయ నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి కళ్యాణదుర్గం నియోజకవర్గం మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ సమన్వయకర్త డా. తలారి రంగయ్య హాజరై నూతన గృహ యజమాని ధనంజయ ని, కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి, నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆశీర్వదించారు. ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిరంతరం మమేకమవుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ బలోపేతానికి కృషి చేస్తున్న డా. తలారి రంగయ్య ప్రజా అనుబంధం అభినందనీయం. ప్రజలతో మమేకం.కార్యకర్తలకు అండ.వైఎస్సార్సీపీ బలోపేతమే లక్ష్యం

! జై జగన్ ! జై వైఎస్సార్సీపీ!

రూ 16.500 లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ విఆర్ఓ

ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన వీఆర్వో నాగేశ్వరరావు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడ్డాడురు ర్యాలి గ్రామానికి చెందిన శ్రీమతి చిన్న లక్ష్మి ప్రసన్న తనకు సంబంధించిన ర్యాలి గ్రామ సర్వేనెంబర్ 38 1.. బై 6 లోని ఎకరం 0. 09 సెట్ల భూమి మ్యుటేషన్ దరఖాస్తును ప్రాసెస్ చేసి తదుపరి చర్యలు కోసం పంపించేందుకు విఆర్ఓ ను సంప్రదించారు ఈ అధికారిక పని చేయడానికి వీఆర్వో రూ 16.500 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీపీకి ఫిర్యాదు అందింది ఈ మేరకు శనివారం 29.8.2026 న సాయంత్రం సుమారు 4. 50 గంటలకు ర్యాలి గ్రామ సచివాలయంలో ఫిర్యాదుదారు నుంచి రూ 16.500 లంచం స్వీకరించి తన ఎడమ ష ర్ట జేబులో పెట్టుకున్న సమయంలో ఏసీబీ అధికారులు దాడి చేసి విఆర్ఓ ను పట్టుకున్నారు వీఆర్వో షర్టు జేబులోనుంచి రూ 16.500 లంచం సొమ్మును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు వీఆర్వో చేతులకు రసాయన పరీక్ష నిర్వహించగా కుడి చేతికి పాజిటివ్ ఫలితం వచ్చినట్లు అధికారులు తెలిపారు ఫిర్యాదుదారులకు సంబంధించిన అధికారిక పని దస్త్రాన్ని కూడా విఆర్ఓ వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు ఈ ఘటనపై కేసు నమోదు చేసి పోస్ట్ ట్రాప్ ప్రక్రియ కొనసాగుతో 0 దని ఏసీబీ అదనపు ఎస్పి భవ్య కిషోర్ తెలిపారు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే అమిలినేని

కళ్యణదుర్గం ప్రతినిధి బి గోవిందు ఆగస్టు 30 గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కుమార్తె, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు ల కుమారుడుల వివాహ వేడుకకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అనంతపురంలోని శిల్పారామంలో ఘన స్వాగతం పలికిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, జిల్లా ప్రజాప్రతినిధులు

గుంతలమయమైన రహదారులు.. భక్తులకు అవస్థలు!

కౌతాళం--ఉరుకుంద, కోసిగి--ఉరుకుంద, ఎరిగేరి--ఉరుకుంద రోడ్ల దుస్థితిపై భక్తుల ఆవేదన కౌతాళం ప్రతినిధి ఆగస్టు 30 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద శ్రీ లక్ష్మీ నరసింహ, ఎర్రన్న స్వామి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తుంటారు. ముఖ్యంగా కౌతాళం, కోసిగి, ఎరిగేరి ప్రాంతాల నుంచి ఉరుకుందకు వచ్చే ప్రధాన రహదారులు ప్రస్తుతం అధ్వానంగా మారడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. రోడ్లపై ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న తారురోడ్డు కారణంగా వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గుంతలను తప్పించుకునే క్రమంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. ఇటీవల కర్ణాటకకు చెందిన భక్తులు కూడా ప్రమాదానికి గురైన ఘటన ఆందోళన కలిగిస్తోంది. ప్రముఖ ఆలయానికి రహదారుల దుస్థితి ఎందుకు? ఉరుకుందకు కర్ణాటకతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల నుంచి భారీగా భక్తులు వస్తుంటారు. ఇంతటి. ప్రాముఖ్యత కలిగిన ఆలయానికి చేరుకునే ప్రధాన రహదారులు ఇలాంటి దుస్థితిలో ఉండటంపై భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు అవసరమైన చోట రోడ్ల విస్తరణ చేయాలని కోరుతున్నారు. మూడో సోమవారం.. భారీగా భక్తుల రాక నేడు మూడో సోమవారం కావడంతో ఉరుకుంద ఆలయానికి సాధారణం కంటే భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. దీంతో రహదారులపై వాహనాల రద్దీ మరింత పెరిగే పరిస్థితి ఉంది. అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్లపై ప్రమాదకర గుంతలను పూడ్చడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. భక్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ వంటి అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే కౌతాళం--ఉరుకుంద, కోసిగి--ఉరుకుంద, ఎరిగేరి--ఉరుకుంద రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, అవసరమైన చోట రోడ్ల విస్తరణ చేపట్టాలని కోరుతున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా.. ముందుగానే రహదారుల మరమ్మతులు చేపట్టి భక్తుల ప్రాణాలకు భద్రత కల్పించాలని స్థానికులు, భక్తులు అధికారులను కోరుతున్నారు.c

ఎల్.ఓ.సి మంజూరు చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం ఆగస్టు 30 వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 65వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన నందిపాక కుమార్ కన్నికి కాలికి సర్జరీ కొరకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుకి సంప్రదించగా సానుకూలంగా స్పందించి, ఆయన చికిత్స కోసం రూ. 1 లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్.ఓ.సి మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించారు.మంజూరైన ఎల్.ఓ.సి పత్రాన్ని హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.మెరుగైన వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం రేవంత్ రెడ్డి తన సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారని, ఆయనకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని కోరారు.నియోజకవర్గంలో నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు.ఈ సందర్భంగా తమకు ఆపత్కాలంలో ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచినందుకు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజుకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 65వ డివిజన్ అధ్యక్షులు సునీల్,కాంగ్రెస్ నాయకులు పొలపాక అశోక్,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియం ను కలిసిన కాంగ్రెస్

ఎస్సీ విభాగం నాయకులు

హసన్ పర్తి మండలం ఆగస్టు 30 హసన్ పర్తి : స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు ఆదివారం హన్మకొండ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.నామినేటెడ్ పదవులనుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు వచ్చేటట్లుగా చూడాలని వారు కడియం ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నామినేటెడ్ పదవులు పార్టీ సీనియర్ నాయకులకే వచ్చేటట్లుగా తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజభద్రయ్యకు భరోసా కల్పించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరిని కలిసిన వారిలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజయ్య భద్రయ్య,కాంగ్రెస్ ఎస్సీ విభాగం హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆరూరి సాంబయ్య, కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు డాక్టర్ పులి అనిల్ కుమార్, చిరంజీవి, అర్షం అశోక్ చేవూరు వినోద్, నిడబోయిన ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

2027 వరల్డ్ కప్ గెలిచి రిటైర్ అవుతా..!

స్టార్ క్రికెటర్ సంచలన ప్రకటన

దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 2027 వన్డే ప్రపంచకప్‌ను సొంతగడ్డపై గెలిచి కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలని కోరుకుంటున్నాడు. జట్టులో చోటు ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేయడమే తన లక్ష్యమని తెలిపాడు. ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలు తన కెరీర్‌లో ప్రత్యేకమని మిల్లర్ పేర్కొన్నాడు.

దక్షిణాఫ్రికా స్టార్ మిడిల్‌ఆర్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ తన కెరీర్‌కు ప్రపంచకప్ విజయంతో ముగింపు పలకాలని బలమైన కోరికను వ్యక్తం చేశాడు. 2027లో స్వదేశంలో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తరపున ఆడి, జట్టుకు ట్రోఫీ అందించడమే తన ప్రధాన లక్ష్యమని మిల్లర్ వెల్లడించాడు. 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనుంది. దక్షిణాఫ్రికా ఇప్పటివరకు వన్డే ప్రపంచకప్‌ను గెలవలేదు. 2023 ప్రపంచకప్‌లో సెమీఫైనల్ వరకు వెళ్లిన ప్రొటీస్ జట్టు.. కోల్‌కతాలో జరిగిన కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో 2027 ప్రపంచకప్ తనకు ఎంతో ప్రత్యేకమని మిల్లర్ చెప్పాడు. కెరీర్ చివరి దశలో ఒక ప్రపంచకప్ ట్రోఫీని అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. అయితే జట్టులో తన స్థానం ఇప్పుడే ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ జట్టులో చోటు సంపాదించడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. మిడిల్‌ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో మ్యాచ్‌లను ముగించడం తన కెరీర్‌లో అత్యంత గర్వకారణమైన అంశమని మిల్లర్ పేర్కొన్నాడు. ముఖ్యంగా లక్ష్య ఛేదనల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ మ్యాచ్‌ను ఫినిష్ చేయడం తనకు ఎంతో ఇష్టమని చెప్పాడు. ఈ నైపుణ్యాన్ని సాధించడానికి ఎన్నో సంవత్సరాల అనుభవం అవసరమైందని వెల్లడించాడు. ఇటీవల ది హండ్రెడ్ 2026లో సదరన్ బ్రేవ్ తరఫున మిల్లర్ ఎనిమిది మ్యాచ్‌ల్లో 166 పరుగులు చేశాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ 2027 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవాలని చూస్తున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఇష్టమైన ఐపీఎల్ జ్ఞాపకంగా 2022లో గుజరాత్ టైటాన్స్‌తో కలిసి సాధించిన టైటిల్ విజయాన్ని మిల్లర్ గుర్తుచేసుకున్నాడు. అలాగే ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలను తన అత్యుత్తమ ఇన్నింగ్స్‌లుగా పేర్కొన్నాడు. ఆర్సీబీపై 101 పరుగులు, ఆస్ట్రేలియాపై డర్బన్‌లో సాధించిన 118 నాటౌట్ తనకు ఎప్పటికీ ప్రత్యేకమని చెప్పాడు. ఇప్పుడు ఆ అనుభవాన్నంతా ఉపయోగించి సొంతగడ్డపై దక్షిణాఫ్రికాకు తొలి వన్డే ప్రపంచకప్ అందించాలనే కలతో మిల్లర్ ముందుకు సాగుతున్నాడు.

గిల్ తప్పిదాలే మ్యాచ్ డ్రాకు కారణమా?..

టెస్ట్ డ్రాపై విరుచుకుపడ్డ మాజీ క్రికెటర్

టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు.

శ్రీలంకతో కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ గెలిచే అవకాశం ఉన్నప్పటికీ డ్రాగా ముగియడంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు. మ్యాచ్‌లో బౌలర్లకు కేవలం ఒక్క ఓవర్ స్పెల్ మాత్రమే ఇచ్చి మార్చేయడం లాంటి నిర్ణయాలు బౌలర్ల లయను, ప్రత్యర్థిపై ఒత్తిడిని దెబ్బతీశాయని విమర్శించాడు. ఐదో రోజు పిచ్‌పై మంచి టర్న్ లభిస్తున్న తరుణంలో భారత జట్టు మరింత ఆక్రమణత్మకంగా ఫీల్డ్ సెట్ చేసి ఉండాల్సిందని కైఫ్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు కేవలం 3 వికెట్లు మాత్రమే తీయగలగడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నాడు. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లిని కైఫ్ గుర్తు చేసుకున్నాడు. మైదానంలో వికెట్లు పడని సమయంలో విరాట్ కోహ్లి చూపే అగ్రెషన్, ఎనర్జీ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, కొలంబో టెస్టు చివరి రోజు భారత ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్‌లో ఆ కసి కనిపించలేదని పేర్కొన్నాడు. శ్రీలంక యంగ్ బ్యాటర్ సోనాల్ దినుషా రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలతో చెలరేగడంపై కైఫ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. గాల్ టెస్టులో కూడా సెంచరీ చేసిన దినుషాపై భారత బౌలర్లు ఎలాంటి ప్రత్యేక వ్యూహం లేకుండా బరిలోకి దిగినట్లు అనిపించిందని అన్నాడు. అతడికి ఫుల్ లెంగ్త్ బంతులు వేయకుండా నిరంతరం షార్ట్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారని, పక్కా ప్లానింగ్, రీసెర్చ్ లేకపోవడం వల్లే దినుషాను ఔట్ చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే శ్రీలంకకు ఫాలోఆన్ ఇవ్వాలనే గిల్ నిర్ణయాన్ని మాత్రం కైఫ్ సమర్థించాడు. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ సిరీస్ నుంచి భారత్‌కు దక్కిన అతిపెద్ద పాజిటివ్ అంశం ధ్రువ్ జురెల్ సెంచరీ అని కైఫ్ కొనియాడాడు. గాల్ టెస్టులో లభించిన శుభారంభాన్ని పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయిన జురెల్, కొలంబోలో ఒత్తిడిని జయించి అద్భుతమైన సెంచరీ సాధించాడని మెచ్చుకున్నాడు. జురెల్ సాంకేతికంగా ఎంతో పరిణతి చెందిన బ్యాటర్ అని, ఒత్తిడిలో ఎలా ఆడాలో నిరూపించుకున్నాడని కైఫ్ ప్రశంసించాడు. ఏది ఏమైనా ఈ డ్రా మ్యాచ్ నుంచి గిల్ కెప్టెన్సీ, బౌలింగ్ ప్లానింగ్ విషయంలో ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్నాడు.

ఎలా అనుమతిస్తారు? సంజయ్ బంగర్ కుమార్తెపై విమర్శలు!

టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్ తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ట్రాన్స్‌జెండర్ పాలసీ కింద అనయా బంగర్ తన టెస్టోస్టిరాన్ లెవెల్స్‌కు సంబంధించి రిపోర్ట్స్ పంపిస్తే ఎలైట్ క్రికెట్ ఆడడంతో పాటు మహిళల బిగ్‌బాష్ ఆడేందుకు అనుమతిస్తామని సీఏ ఒక ప్రకటన విడుదల చేసింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ మారిజనే కాప్ బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేసింది. "ట్రాన్స్‌జెండర్ అథ్లెట్‌గా అనయా బంగర్ క్రికెట్ ఆడేందుకు అనుమతించొద్దు. ఈ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా ఆవలంబిస్తున్న వైఖరి పట్ల నేను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా. అనయా బంగర్ మహిళా క్రికెటర్ ఎంతమాత్రం కాదు. ఆమె ఒక ట్రాన్స్‌జెండర్ అథ్లెట్. ఇది పూర్తిగా హాస్యాస్పదం. ఆమె క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా అనుమతించొద్దని బహిరంగంగా పేర్కొంటున్నా" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది. ఇక భారత మాజీ క్రికెటర్, కోచ్ అయిన సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్, ఈ ఏడాది మార్చిలో లింగ నిర్ధారణ శస్త్రచికిత్స చేయించుకుంది. అనయా బంగర్‌కు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య క్రీడాకారుల చేరిక విధానంలో అనయా బంగర్‌కు తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు అనుమతి కల్పిస్తున్నట్లు తెలిపింది. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య ఆటగాళ్ల విధానం ప్రకారం, సదరు ప్లేయర్ అర్హత పొందాలంటే ఒక ఆటగాడి సీరం టెస్టోస్టెరాన్ కనీసం 12 నెలల పాటు 10 ఎనోమోల్/లీ (నానోమోల్స్ పర్ లీటర్) కంటే తక్కువగా ఉండాలి. ఒకవేళ తాము కోరిన విధంగా ఆమె చేయించుకున్న పరీక్షల్లో రిపోర్ట్స్ అన్నీ అనుకూలంగా ఉంటే 2027 మార్చి నుంచి ఆస్ట్రేలియా ఎలైట్ స్థాయిలో క్రికెట్ ఆడేందుకు అనయా బంగర్‌కు అర్హత లభిస్తుంది అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. కాగా జాక్వి పాట్రిడ్జ్ (జూ, హెడ్ ఆఫ్ ఇంటిగ్రిటీ), ఎమిలీ యేట్స్ (జూ, ఇంటిగ్రిటీ పార్టనర్, లీగల్), పీటర్ రోచ్ (జూ హెడ్ ఆఫ్ షెడ్యూలింగ్, ఆపరేషన్స్ అండ్ డొమెస్టిక్ క్రికెట్), డాక్టర్ పీటర్ హార్కోర్ట్ (జూ, యాంటీ-డోపింగ్ మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పిప్ ఇంగే (జూ టీమ్ డాక్టర్)లతో కూడిన నిపుణుల ప్యానెల్ అనయా బంగర్ కేసుపై దృష్టి సారించి, మెడికల్ రిపోర్ట్స్ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఇదే విషయంపై అనయా బంగర్ స్పందిస్తూ.. "అర్హత అనేది ఎంపిక కాదు. ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడా ఆడే వీలు లేని సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా నాకు ఒక అవకాశాన్ని ఇచ్చింది. అంతమాత్రానా నాకు జట్టులో స్థానం లభించినట్లు కాదని గుర్తుంచుకోండి. వాళ్లు పెట్టిన షరతులన్నీ అంగీకరించడంతో పాటు టెస్టుల్లో అనుకూల ఫలితాలు వస్తేనే నేను విజయవంతమైనట్లుగా భావిస్తాను. అన్నీ సక్రమంగా జరిగి ఎంపికైనా గెలుపు సాధించినట్లు కాదు. స్థానం నిలబెట్టుకోవాలంటే నేను ఇంకా శిక్షణ పొందాలి, పోటీ పడాలి, రాణించాలి. ఒక క్రికెటర్‌గా నాకంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాలని నేను కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది.

లార్డ్స్ టెస్ట్ మధ్యలో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ బహిష్కరిస్తామని PCB వార్నింగ్? అసలేం జరిగిందంటే?

లంచ్ బ్రేక్‌లో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం చేసిన స్కై స్పోర్ట్స్- తండ్రి ఆరోగ్యంపై తీవ్ర ఆరోపణలు చేసిన కాసిమ్, సులేమాన్- ఇంటర్వ్యూ వద్దంటూ ముందే అభ్యంతరం తెలిపిన PCB

ఇంగ్లండ్, పాకిస్థాన్ మధ్య లార్డ్స్‌లో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు అనుకోని ఘటన చోటు చేసుకుంది. ఖఖలో మ్యాచ్ ప్రసారం చేస్తున్న స్కై స్పోర్ట్స్ లంచ్ బ్రేక్‌లో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ కుమారులు కాసిమ్, సులేమాన్‌ల ఇంటర్వ్యూను చూపించింది. మాజీ ఇంగ్లండ్ కెప్టెన్ మైకేల్ అథర్టన్ వారితో మాట్లాడారు. దాదాపు 18 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూ ప్రసారం కాకుండా ౹జదీ ముందే ప్రయత్నించినట్లు రిపోర్ట్స్ వచ్చాయి. అయినా స్కై దాన్ని చూపించడంతో ౹జదీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో పాకిస్థాన్ ఆటగాళ్లు లంచ్ తర్వాత మైదానంలోకి వస్తారా లేదా అనే వరకు వెళ్లింది. అసలు ఈ ఇంటర్వ్యూలో ఏముంది? ఎందుకు అంత తీవ్రంగా స్పందించిందనే వివరాల్లోకి వెళితే.

జైలులో ఇమ్రాన్ ఖాన్

1992లో పాకిస్థాన్‌కు వన్డే ప్రపంచకప్ అందించిన కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి 2018లో ఆ దేశ ప్రధానమంత్రి అయ్యారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత ఇమ్రాన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలులో ఉన్నారు. ప్రస్తుతం అతనిపై ఉన్న కేసులో అల్ ఖాదిర్ ట్రస్ట్ కేసు చాలా పెద్దది. ఈ కేసులో అధికారంలో ఉన్నప్పుడు భూమికి సంబంధించిన అక్రమ ప్రయోజనం పొందారనే ఆరోపణలపై 2025 జనవరిలో 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. ఇమ్రాన్ మాత్రం తనపై నమోదైన కేసులు రాజకీయ కక్షతో పెట్టినవేనని మొదటి నుంచి చెబుతున్నారు.

కుమారులు ఏం చెప్పారంటే

లార్డ్స్‌లో అథర్టన్ చేసిన ఇంటర్వ్యూలో కాసిమ్, సులేమాన్ తమ తండ్రి జైలు జీవితం, ఆరోగ్యం గురించి మాట్లాడారు. ఆయనను ఎక్కువసేపు ఒంటరిగా ఉంచుతున్నారని, అవసరమైన వైద్యం సరిగా అందడం లేదని ఆరోపించారు. ఒక కంటిలో చూపు కూడా బాగా తగ్గిందని చెప్పారు. తండ్రి ప్రాణాల విషయంలో తమకు భయంగా ఉందంటూ పాకిస్థాన్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఇమ్రాన్‌కు వైద్యం అందించడం లేదనే ఆరోపణలను పాకిస్థాన్ ప్రభుత్వం ఖండిస్తోంది. జైలులో అవసరమైన సదుపాయాలు, వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

జదీకి సమస్య వచ్చింది ఇక్కడే

జదీ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తులపై పెద్దగా స్పందించలేదు. కానీ లైవ్ కవరేజ్ మధ్యలో పాకిస్థాన్ ప్రభుత్వంపై ఇలాంటి రాజకీయ ఆరోపణలు ఉన్న ఇంటర్వ్యూను ప్రసారం చేయడంపైనే అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తోంది. లంచ్ బ్రేక్‌కు ముందే ౹జదీ స్కై స్పోర్ట్స్‌ను సంప్రదించి ఆ ఇంటర్వ్యూ చూపించవద్దని కోరింది. స్కై కొంత ఆలస్యం చేసినా చివరకు పూర్తి ఇంటర్వ్యూను ప్రసారం చేసింది. దీంతో నిరసనగా రెండో సెషన్‌కు ఆటగాళ్లను మైదానంలోకి పంపకుండా ఉండే ఆప్షన్‌ను కూడా ౹జదీ పరిశీలించింది. ఒకవేళ ప్రసారం చేస్తే లార్డ్స్ టెస్టులో తమ జట్టును ఉపసంహరించుకుంటామని హెచ్చరించింది. కానీ, 18 నిమిషాల ఆ ఇంటర్వ్యూ ప్రత్యక్ష ప్రసారం కావడం గమనార్హం. చివరకు పాకిస్థాన్ ఆటగాళ్లు మైదానంలోకి వచ్చారు. ఆ తర్వాత స్కై స్పోర్ట్స్‌పై అధికారికంగా ఫిర్యాదు చేసింది. పాకిస్థాన్‌లో మ్యాచ్ టెలికాస్ట్ చేస్తున్న ౹ాుం మాత్రం ఆ ఇంటర్వ్యూ భాగాన్ని ప్రసారం చేయలేదు.

ఇమ్రాన్ ఆరోగ్యంపై పెరిగిన ఆందోళన

ఇమ్రాన్ ఆరోగ్యం విషయంలో గత కొన్ని రోజులుగా కుటుంబం కోర్టును కూడా ఆశ్రయిస్తోంది. అతడ్ని ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆగస్టు 18న ఆదేశించింది. అయితే అధికారులు ఆయనను ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీకు తీసుకెళ్లి పరీక్షల తర్వాత తిరిగి జైలుకు పంపించారు. దీనిపై పార్టీ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేసింది. మరోవైపు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, అలన్ బోర్డర్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, మైకేల్ అథర్టన్ సహా 22 మంది మాజీ అంతర్జాతీయ కెప్టెన్లు కూడా ఇమ్రాన్‌కు సరైన వైద్యం అందించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు లేఖ రాశారు.

పాక్ బౌలర్ల జోరు

ఈ వ్యవహారం బయట నడుస్తుండగా లార్డ్స్‌లో పాకిస్థాన్ బౌలర్లు టెస్టులో బాగానే ఆడారు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ తొలి రోజు ముగిసే సమయానికి ఇంగ్లండ్‌ను 248/9కు పరిమితం చేసింది. మహ్మద్ అబ్బాస్ నాలుగు వికెట్లు తీయగా, మహ్మద్ అలీ మూడు వికెట్లు పడగొట్టారు. ఇంగ్లండ్ తరఫున జేమీ స్మిత్ 61, జోర్డాన్ కాక్స్ 55 పరుగులతో జట్టును ఆదుకున్నారు. వెలుతురు తగ్గిపోవడంతో తొలి రోజు ఆట ముందుగానే ముగిసింది.

గ్రాండ్ చెస్ టూర్ చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద తొలి భారతీయుడిగా ఘనత

15-13 తుది స్కోరుతో టైటిల్ సొంతం- తొలి గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌తో పాటు 2 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ- గ్రాండ్ చెస్ టూర్‌ను గెలిచిన తొలి భారతీయుడిగా రికార్డు

భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద రమేశ్?బాబు చెస్ ప్రపంచంలో సరికొత్త చరిత్ర సృష్టించాడు. సెయింట్ లూయిస్‌లో గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్‌లో అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాపై అద్భుతమైన పునరాగమనం చేసి విజయం సాధించాడు. దీంతో తన కెరీర్‌లో తొలి గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ టైటిల్‌ను సొంతం చేసుకోవడంతో పాటు, 2 లక్షల డాలర్ల ప్రథమ బహుమతిని కూడా దక్కించుకున్నాడు. ఈ విజయంతో ప్రజ్ఞానంద అరుదైన ఘనత సాధించాడు. చెస్.కామ్ ప్రకారం, గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడు. ఒక దశలో ప్రత్యర్థి కరువానా స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఒత్తిడిని అధిగమించిన ప్రజ్ఞానంద వరుస విజయాలతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ గేమ్‌లలో అద్భుతంగా రాణించి ఆధిక్యంలోకి వచ్చిన అతడు, ఆ తర్వాత బ్లిట్జ్ గేమ్‌లలోనూ కీలక పాయింట్లు సాధించి టైటిల్‌ను ఖాయం చేసుకున్నాడు.

ఆరు పాయింట్ల వెనుకబడి

ఫైనల్ రోజు ప్రజ్ఞానంద, కరువానా కంటే ఆరు పాయింట్ల వెనుకబడి ప్రారంభించాడు. దీంతో మ్యాచ్‌లో విజయం సాధించాలంటే అతడు ఆరంభం నుంచే దూకుడుగా ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా త్వరగానే మ్యాచ్?ను తనవైపునకు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ విభాగంలో సాధించిన ఈ విజయాలు ప్రజ్ఞానందకు ఎంతో కీలకంగా మారాయి. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ, తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. అనంతరం బ్లిట్జ్ గేమ్‌లలో కరువానాను సమం చేశాడు. చివరకు 15-13 తుది స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

తొలి బ్లిట్జ్‌లో ఉత్కంఠ

మొదటి బ్లిట్జ్ గేమ్‌లో ప్రజ్ఞానందకు గెలిచే అవకాశాలు లభించాయి. అయితే సమయం తక్కువగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న గందరగోళంలో అతడు కొంత తడబడ్డాడు. దీంతో అతడి పరిస్థితి కొద్దిసేపు క్షీణించింది. అయినప్పటికీ కరువానా ఆ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాడు. చివరకు ఆ గేమ్ డ్రాగా ముగిసింది.

కీమర్‌పైనూ సత్తా

ఇదిలా ఉండగా, జీఎమ్ విన్సెంట్ కీమర్‌తో జరిగిన పోరులోనూ ప్రజ్ఞానంద అద్భుత ప్రదర్శన చేశాడు. మూడో దశలో ఇద్దరూ ఒక్కో విజయం సాధించినప్పటికీ, బ్లిట్జ్‌లో ప్రజ్ఞానంద పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. వరుసగా నాలుగు గేమ్‌లను గెలుచుకుని, మరో గేమ్ మిగిలి ఉండగానే మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. చివరకు 18-12 తేడాతో విజయం సాధించాడు.

క్లాసిక్ గేమ్‌లో ఓటమి

అంతకుముందు బుధవారం జరిగిన క్లాసిక్ గేమ్‌లలో ప్రజ్ఞానందకు కరువానా నుంచి గట్టి సవాల్ ఎదురైంది. తొలి క్లాసిక్ గేమ్‌లో కరువానా చేతిలో 6-0 తేడాతో ఓటమి చవిచూశాడు. దీంతో ప్రజ్ఞానందపై ఒత్తిడి మరింత పెరిగింది. అయితే రెండో క్లాసిక్ గేమ్‌లో అతడు పుంజుకున్నాడు. ఆ గేమ్‌ను 3-3తో డ్రా చేసుకుని మ్యాచ్‌లో నిలిచాడు. అలా ఈ టోర్నీలో టాప్-3 స్థానాల్లో నిలిచిన ప్రజ్ఞానంద గ్రాండ్ చెస్ టూర్ టోర్నీకి నేరుగా అర్హత సాధించి, టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

18 మంది ఖరారు

టోటల్ చెస్ పైలెట్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్ టోర్నీలో ప్రజ్ఞానందతో పాటు భారత స్టార్ ప్లేయర్లు అర్జున్, ఇరిగేశి, వైశాలి పోటీపడుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 10న ఆరంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 24 మంది ప్లేయర్లు ఆడనుండగా, ఇప్పటిదాకా 18 మంది ఖరారయ్యారు. బ్లిట్జ్, ర్యాపిడ్, ఫాస్ట్ క్లాసికల్ ఫార్మాట్లలో పోటీలను నిర్వహిస్తారు. ఇటీవల నార్వే చెస్ టైటిల్, సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్ టైటిల్, గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ నెగ్గి ప్రజ్ఞానంద జోరు మీద ఉన్నాడు. అతడి సోదరి వైశాలి మహిళల క్యాండిడేట్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. తెలంగాణ కుర్రాడు అర్జున్ గత కొన్నేళ్లుగా ర్యాపిడ్, బ్లిట్జ్‌లో స్థిరంగా రాణిస్తున్నాడు. ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఎలా ఆడతారో చూడాలి.

నాలుగు గ్రూపులుగా విడిపోయి

ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్, అమెరికా స్టార్లు ఫాబియానో కరువానా, వెస్లీ సో తదితరులు ఈ పోటీల్లో ఆడుతున్నారు. 24 మంది పాల్గొనే ఈ టోర్నీలో ప్లేయర్లు గ్రూప్‌కు ఆరుగురు చొప్పున నాలుగు గ్రూపులుగా విడిపోయి తలపడతారు. లీగ్ దశ డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతుంది. ప్రతి గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ప్లేయర్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తారు. టోటల్ చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్‌లో భాగంగా మొత్తం నాలుగు టోర్నీలు జరుగుతాయి.

సిరీస్ గెలిస్తే, ఏం లాభం? తగ్గిన టీమ్ఇండియా పర్సంటేజ్ WTC ఫైనల్ ఛాన్స్?లు ఎలా ఉన్నాయంటే?

శ్రీలంకతో టెస్టు సిరీస్? విజయం - 1-0తో గెలుచుకున్న భారత్ అయినప్పటికీ డబ్ల్యూటీసీ టేబుల్?లో నో యూజ్

శ్రీలంక పర్యటనలో రెండు మ్యాచ్?ల టెస్టు సిరీస్?ను 1-0తో దక్కించుకున్నప్పటికీ వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్?లో భారత్?కు ప్రయోజనం కలగలేదు. ఈ పర్యటనలో తొలి మ్యాచ్?లో విజయం సాధించిన టీమ్ఇండియా, రెండో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో సిరీస్ సొంతమైనా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానంలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ టెస్టు సిరీస్‌కు ముందు పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్, సిరీస్ గెలిచిన తర్వాత కూడా అదే ప్లేస్?లో కొనసాగుతోంది.

సిరీస్ దక్కినా తగ్గిన పర్సంటేజీ

సిరీస్?లో తొలి మ్యాచ్?ను గెలుచుకున్న భారత్ పాయింట్ పర్సంటేజీని మెరుగుపర్చుకొంది. ఆ మ్యాచ్ అనంతరం టీమ్ఇండియా పాయింట్ పర్సంటీజీ 48.15 నుంచి 53.33కు పెరిగింది. ఇక రెండో మ్యాచ్?లోనూ గెలుపొంది పట్టికలో నాలుగో స్థానంలోకి దూసుకెళ్లాలని భారత్ భావించింది. అందుకు అనుగుణంగానే మ్యాచ్?ను ఆరంభించింది. తొలి నాలుగు రోజులు భారత్?దే ఆధిపత్యంగా సాగింది. కానీ, ఐదో రోజు మాత్రం అదృష్టం శ్రీలంకను వరించింది. ఆ జట్టు ఆల్?రౌండ్ సొనాల్ దినుషతోపాటు లోయార్డర్ క్రీజులో పాతుకుపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ ఫలితం భారత్? పర్సంటేజీని దెబ్బతీసింది. టేబుల్?లో పొజిషన్? మారకపోగా, భారత్ గెలుపు శాతం 53.33 నుంచి 51.52కి పడిపోయింది. మరోవైపు, శ్రీలంక గెలుపు శాతం 33.33గా ఉంది. ఆ జట్టు ఆరో స్థానంలోనే కొనసాగుతోంది. ఒకవేళ భారత్ ఈ టెస్టు సిరీస్‌ను 2-0తో గెలిచి ఉంటే బంగ్లాదేశ్?ను వెనక్కినెట్టి నాలుగో ప్లేస్?కు దూసుకెళ్లేది!

ఇకపై కఠిన సవాల్

2025-27 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటివరకు మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఐదు విజయాలు, నాలుగు ఓటములు ఉన్నాయి. ఇంకో రెండు టెస్టులను డ్రాగా ముగించింది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్?లో ఫైనల్‌కు చేరాలంటే భారత్ ఇకపై మరింత కష్టపడాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో భారత్ ఇంకా ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టుకు కఠిన సవాలు ఎదురుకానుంది. ఇందులో రెండు న్యూజిలాండ్?తో, మరో ఐదు ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత్ ఎంతమేర రాణిస్తుందో చూడాలి.

టాప్?లో ఆసీస్

ప్రస్తుతం డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో 80.00 గెలుపు శాతంతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా 75.00 గెలుపు శాతంతో రెండో స్థానంలో ఉంది. 72.22 పాయింట్ పర్సంటేజీతో న్యూజిలాండ్ మూడో ప్లేస్?లో ఉండగా, 55.56 శాతంతో బంగ్లాదేశ్ నాలుగో పొజిషన్?లో కొనసాగుతోంది.

ఔజ ఫైనల్? అవకాశాలు

డబ్ల్యూటీసీలో భారత్ ఫైనల్? అవకాశాలు క్లిష్టంగా మారాయి. తదుపరి ఆడనున్న ఏడు టెస్టుల్లోనూ భారత్ నెగ్గితే అప్పుడు పాయింట్ పర్సంటేజీ 70.37కు చేరుకుంటుంది. ఆరు విజయాలు సాధించి, ఒకదాంట్లో ఓడిపోతే 65 శాతంతో ఉంటుంది. ఒకవేళ న్యూజిలాండ్‌తో 0- 2తో ఓడిపోయి, స్వదేశంలో ఆస్ట్రేలియాపై 5- 0తో గెలిస్తే అప్పుడు భారత్ 59.26 పర్సంటేజీతో ఉంటుంది. అప్పుడు ఫైనల్?కు చేరుతుందని గ్యారెంటీ లేదు. ఇతర జట్ల ఫలితాలపై టీమ్ఇండియా అవకాశాలు ఆధారపడి ఉంటాయి.

శ్రీముఖి ఆ ఖాళీని భర్తీ చేయగలదా?

బుల్లితెరపై తన చురుకుదనం, ఎనర్జీతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన శ్రీముఖి, తాజాగా రిలీజైన మా ఇంటి బంగారం సినిమాతో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. యాంకర్‌గా ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న ఆమె, సినిమాల్లో మాత్రం ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు పొందిన క్యారెక్టర్లను అందుకోలేకపోయింది. కానీ ఈ సినిమా పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీముఖికి దక్కిన పాత్ర పెద్దది కాక పోయినా, కథలో తన ఉనికిని స్పష్టంగా చాటుకునేలా ఉండటం విశేషం. ముఖ్యంగా కుటుంబ నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో ఆమె చూపించిన నేచురల్ యాక్టింగ్ ఆడియన్స్ ను ఆకట్టుకుంటోంది. గతంలో తెరపై కనిపించినప్పుడు ఎక్కువగా తన టెలివిజన్ ఇమేజ్ ప్రభావం కనిపించేదనే అభిప్రాయం ఉండేది. కానీ ఈ సినిమాలో మాత్రం పాత్రకు తగ్గట్టుగా తనను పూర్తిగా మార్చుకుని కనిపించిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది శ్రీముఖి కెరీర్‌కు పెద్ద మలుపు అవుతుందా అనే ప్రశ్నకు ఇప్పుడే సమాధానం చెప్పడం కష్టమే కానీ, ఈ సినిమా చూశాక డైరెక్టర్లు, రైటర్స్ కు ఆమె గురించి కొత్త ఆలోచన కలిగించే అవకాశం మాత్రం ఉంది. ముఖ్యంగా ఫ్యామిలీ స్టోరీస్, మధ్యతరగతి నేపథ్య పాత్రలు లేదా హీరోహీరోయిన్ల చుట్టూ తిరిగే ప్రామినెంట్ సపోర్టింగ్ రోల్స్ కోసం శ్రీముఖిని పరిశీలించే అవకాశాలు పెరగొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం కూడా ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో బలమైన మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల కొరత గురించి తరచూ చర్చ జరుగుతోంది. ఒకప్పుడు ఫ్యామిలీ మూవీస్ లో కీలకంగా కనిపించిన వారు ఇప్పుడు వయసు పెరిగి పెద్ద వారవడంతో పరిమితంగా మాత్రమే సినిమాలు చేస్తున్నారు. కొత్త తరం నుంచి కూడా ఆ స్థాయిలో గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో కనిపించడం లేదు. దీంతో డైరెక్టర్లు తరచూ ఒకే ముఖాలపై ఆధారపడాల్సి వస్తోంది. అలాంటి సమయంలో ప్రేక్షకులకు పరిచయమైన, నటనపై పట్టున్న, కుటుంబ ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ కలిగిన శ్రీముఖి వంటి నటి ఇండస్ట్రీకి ఉపయోగపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమెకు గ్లామర్ ఇమేజ్ మాత్రమే కాకుండా కామెడీ, ఎమోషనల్ సీన్స్, కుటుంబ కథలలో సహజంగా ఒదిగిపోయే సామర్థ్యం కూడా ఉందని ఈ సినిమా ద్వారా మరోసారి రుజువైందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే మా ఇంటి బంగారం సినిమా శ్రీముఖికి సక్సెస్ కు మించి, ఆమెను ఓ యాంకర్ గా కాకుండా నటిగా మళ్లీ ఇండస్ట్రీ ముందుకు తీసుకొచ్చి, ఆమెలోని నటనను ప్రూవ్ చేసేలా చేసింది. సరైన పాత్రలు, సరైన దర్శకులు దొరికితే టాలీవుడ్‌లో మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల విభాగంలో శ్రీముఖి ఒక ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ సినిమా ఆ ప్రయాణానికి తొలి అడుగు అవుతుందేమో చూడాలి.

'సేవ్ ద టైగర్స్-3' వెబ్ సిరీస్

రివ్యూ నటీనటులు: ప్రియదర్శి- అభినవ్ గోమఠం- చైతన్యకృష్ణ- పావని గంగిరెడ్డి-జోర్దార్ సుజాత- దేవయాని శర్మ- గంగవ్వ- వెన్నెల కిషోర్- గుండు సుదర్శన్- శ్రీకాంత్ అయ్యంగార్- మిర్చి కిరణ్ తదితరులు.
సంగీతం: వెంకటస్వామి
ఛాయాగ్రహణం: ఎస్. వి.విశ్వేశ్వర్
రచన-ప్రదీప్ అద్వైతం-విజయ్ నమోజు- జి.ఎస్.గౌతమ్
నిర్మాతలు: శివ మేక- సాహిత
చింతలపూడి

దర్శకత్వం: శ్రీరామ్ ఎరగం భార్యా బాధితుల కష్టాల నేపథ్యంలో తెలుగులోనే కాదు వివిధ భాషల్లో బోలెడన్ని సినిమాలు వచ్చాయి. పెళ్లిని ఒక బూచిలా.. పెళ్లయిన మహిళల్ని రాకాసుల్లా చూపిస్తూ వినోదాన్ని పండించడం రచయి తలు -దర్శకులకు అలవాటైన వ్యవహారమే. ఐతే ఈ పాత కథా వస్తువునే ఎంచుకున్నప్పటికీ.. జోక్స్ ఎక్కడా హద్దులు దాటకుండా.. మహిళలు సైతం ఎంజాయ్ చేసేలా.. వాళ్ల వైపు నుంచి నుంచి కథను బ్యాలెన్స్ చేస్తూ.. చాలా వరకు లైట్ హార్టెడ్ హ్యూమర్ తో సన్ని వేశాలను నడిపిస్తూ.. అక్క డక్కడా కొంచెం ఎమోషన్ కూడా జోడించి ప్రేక్షకు లను మెప్పించిన సిరీస్.. సేవ్ ద టైగర్స్. ఈ తరహా కథలకు రెండో సీజన్ తీయడానికి ఏమంటుంది అనిపిస్తుంది కానీ.. ఈ టీం మాత్రం సీజన్-2ను సైతం బోర్ కొట్టించకుండానే నడిపించింది. కానీ దీనికి మూడో సీజన్ అంటే.. వర్కవుట్ చేయడం కష్టమే అని.. ఓవర్ డోస్ అయిపోతుందనే సందేహాలే కలిగాయి. కానీ ఈ సారి కథకు ఫాంటసీ ఎలి మెంట్ జోడించి.. మరోసారి ఎంగేజ్ చేసింది టీం. కథ పరంగా వైవిధ్యం తోడవడం.. స్క్రీన్ ప్లేతోనూ మ్యాజిక్ చేయడం.. జోకులు ఎప్పట్లాగే పేలడంతో మరోసారి 'సేవ్ ద టైగర్స్'తో జర్నీ మంచి కాలక్షేపాన్నిస్తుందిట.

వ్యాటే సర్ ప్రైజ్ పశు వుల కొట్టానికి అనుకుని ఉండే ఇల్లొద్దు.. గేటెడ్ కమ్యూనిటీకి వెళ్దామని పోరు పెట్టే భార్యతో కొట్లాడే ఘంటా రవి (ప్రియదర్శి).. తాను రైటింగ్ లో కొనసాగాలని అనుకుంటున్నప్పటికీ భార్య అభీష్టం మేరకు అయిష్టంగా ఐటీ ఉద్యోగం చేస్తున్న రాహుల్ (అభినవ్ గోమఠం).. తనకు అక్రమ సంబంధం ఉందని అనుమానించే భార్యతో పోట్లాడుతున్న విక్రమ్ (చైతన్య కృష్ణ)..

ఈ ముగ్గురి జీవితాలు సీజన్-3లో కొత్త మలుపు తీసుకుంటాయి. పెళ్లి అనే బంధంలో తమను ఇరికించాడంటూ స్వర్గలోకంలో ఉన్న ఇంద్రుడిని ఈ ముగ్గురూ తిట్టుకోవడంతో.. వాళ్ల ఆకాంక్షలకు తగ్గట్లే జీవి తాలుంటే ఎలా ఉంటుందో వారికి పరిచయం చేస్తాడు ఇంద్రుడు. మరి ఆ ఆ జీవితాలు వారికి నచ్చాయా.. దాని వల్ల వాళ్ల సంసారాలు బాగు పడ్డాయా.. ఆ జీవితాలనే వారు కోరుకున్నారా లేక పాత వాటికే పరిమితం అయ్యారా అన్న నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. చాలా ఏళ్ల కిందట తమిళంలో '12 బి' అనే సినిమా ఒకటి వచ్చింది. 'కిక్' శ్యామ్ అందులో హీరో. ఒక ఇంటర్వ్యూ కోసం బయల్దేరిన హీరో బస్సు మిస్సయినందుకు ఫీలవుతాడు. ఐతే ఒకవేళ అతనా బస్సు ఎక్కి ఉంటే జీవితం ఎలా ఉండేదో చూపిస్తూ.. ఎక్కకపోవడం వల్ల తన లైఫ్ ఎలా ఉండేదో రెండు కోణాల్లో చూపిస్తాడు అందులో దర్శకుడు.ఇలాంటి కాన్సెప్ట్ హాలీవుడ్ సినిమాల్లోనూ ఉన్నాయి. 'సేవ్ ద టైగర్' రైటర్స్ వాటి నుంచి స్ఫూర్తి పొందారో ఏమో కానీ.. స్ప గమ్మత్తయిన ఆ పాయింటునే ఈ సిరీస్ కు అప్లై చేశారు. దీని వల్ల సిరీస్ కు ఒక కొత్తదనం వచ్చింది. ఏడు ఎపిసోడ్ల పాటు బోర్ కొట్టకుండా ఈ కథను నడిపించడానికి తగ్గ మంచి ముడిసరుకును ఎంచుకున్న రైటర్లు ప్రదీప్ అద్వైతం.. విజయ్ నమోజు.. జి.ఎస్.గౌతమ్ దాని చుట్టూ ఇంట్రెస్టింగ్ సీన్లు రాసుకున్నారు. గత సీజన్లలో మాదిరే మంచి ఫన్ ఉన్న డైలాగులు జోడించారు. ఆర్టిస్టులు అందరూ తమకు అలవాటైన పాత్రల్లో చాలా కాన్ఫిడెంటుగా నటించడం.. మంచి టైమింగ్ తో డైలాగులను పేల్చడంతో సిరీస్ ఎక్కడా బోర్ కొట్టకుండా సాగిపోతుంది. దర్శకుడు శ్రీరామ్ ఎరగం తొలి రెండు సీజన్ల ఫ్లోను అలాగే కంటిన్యూ చేశాడు. తక్కువ నిడివితో సాగిపోయే ఎపిసోడ్లు మంచి కాలక్షేపాన్ని ఇస్తాయి. ఈ సిరీస్ లో సన్నివేశాలు.. డైలాగులు ఎంత లైట్ హార్టెడ్ గా..

ట్రెండీగా ఉంటాయంటే ఇంద్రుడు చిత్రగుప్తుడిని మిస్టర్ గుప్తా అని సంబోధిస్తాడు. ల్యాప్ టాప్ ముందు పెట్టుకుని తన టైంలైన్లోకి వచ్చే వీడియోల గురించి ప్రస్తావిస్తాడు. పురాణ పాత్రలను కూడా ట్రెండీగా ప్రెజెంట్ చేయడం ద్వారా ఎక్కడా ఫన్ తగ్గకుండా చూశారు మేకర్స్. ఐతే కేవలం వినోదంతో సరిపెట్టకుండా.. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సర్దుబాట్లతో ఎలా కాపురాలు చక్కబడతాయనే విషయాన్ని కూడా ప్రభావవంతంగా చెప్పారు. సంబంధిత సన్నివేశాల్లో మెలోడ్రామాతో పిండేయకుండా సింపుల్ సీన్లతోనే ఇవ్వాల్సిన సందేశాన్ని ఇచ్చారు. మొదటి మూడు ఎపిసోడ్లలో కామెడీ ఆకర్షణ అయితే.. చివరి రెండు ఎపిసోడ్లలో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు నెమ్మదించిన భావన కలగడం.. హీరోల డూప్లికేట్లు వచ్చాక కొన్ని చోట్ల సన్నివేశాల్లోని గందరగోళం.. కొన్ని చోట్ల శ్రుతి మించిన బూతులు ఈ సిరీస్ లో చెప్పుకోదగ్గ మైనస్ పాయింట్లు. వాటిని మినహాయిస్తే 'సేవ్ ద టైగర్స్-3' బాగా ఎంగేజ్ చేస్తుంది. కథ పరంగా గత సీజన్ల కంటే ఇది కొత్తగా.. థ్రిల్లింగ్ గా ఉంటుంది. ఆర్టిస్టుల్లో అందరూ పోటీ పడి పెర్ఫామ్ చేశారు. హీరోల పాత్రల గురించైతే చెప్పాల్సిన పని లేదు. ప్రియదర్శి.. అభినవ్.. కృష్ణచైతన్య ముగ్గురూ కూడా తమ పాత్రలతో చెడుగుడు ఆడేశారు. కామెడీ టైమింగ్ విషయంలో ఎవరికి వారే అన్నట్లు అదరగొట్టారు. ముగ్గురూ మంచి సింక్ లో సాగుతూ చేసిన అల్లరి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది. అందరిలోకి అభినవ్ జోకులు బాగా పేలాయి. పని మనిషితో అతడి కాంబినేషన్ మరోసారి పేలింది. కథానాయికలు జోర్దార్ సుజాత.. పావని గంగిరెడ్డి.. దేవయాని శర్మ కూడా మంచి పెర్ఫామెన్స్ ఇచ్చారు. వెన్నెల కిషోర్ పాత్రను ఇంకొంచెం పొడిగించి ఉంటే బాగుండేదనిపిస్తుంది. గుండు సుదర్శన్.. శ్రీకాంత్ అయ్యంగార్.. మిర్చి కిరణ్ సహా మిగతా ఆర్టిస్టులంతా బాగా చేశారు. రైటర్లతో పాటు దర్శకుడి పనితనానికి ప్రశంసలు దక్కుతాయి. వెంకటస్వామి మ్యూజిక్.. విశ్వేశ్వర్ ఛాయాగ్రహణం బాగా కుదిరాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. గత రెండు సీజన్లలాగే 'సేవ్ ద టైగర్స్' మూడో సీజన్ కూడా చక్కటి కాలక్షేపమే.

చివరగా: టైగర్స్ మళ్లీ గర్జించారు

రేటింగ్ - 3/5

షోల్డర్ లెస్ అందాలతో గత్తర లేపుతున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్!

ప్రముఖ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన యాక్షన్ ఓరియెంటెడ్ చిత్రం ఓజీ. ఈ సినిమాలో కన్మణి పాత్రతో పవన్ కళ్యాణ్ సరసన తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ప్రియాంక మోహన్. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ హీరోయిన్ గా మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఒకవైపు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే ఎప్పటికప్పుడు ఒకవైపు ట్రెడిషనల్ గా మరొకవైపు గ్లామర్ టచ్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ ఔట్ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. షోల్డర్ లెస్ ఫ్రాక్ ధరించి తన అందాలతో మరింత హొయలు పోయింది. ఖారా కపాస్ బ్రాండ్ కి చెందిన ఎల్ వేర్ ఫాల్ 25 కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన స్ట్రక్చర్డ్ ఆక్స్ఫర్డ్ కాటన్ తో డిజైన్ చేసిన నుబ్రా మ్యాక్సీ డ్రెస్ ధరించి తన డ్రెస్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. మిరమిట్లు గొలిపే ఎరుపు రంగు పూల ప్రింట్లతో డిజైన్ చేసిన ఈ షోల్డర్ లెస్ బ్లాక్ కలర్ మ్యాక్సీ డ్రెస్ ఈమె అందాన్ని ప్రకటింపు చేసింది. ఇకపోతే ఈమె ధరించిన ఈ డ్రెస్ మార్కెట్ రేటు ప్రకారం సుమారుగా రూ.9,770 నుండి రూ.10,855 మధ్య ఉంటుంది. డ్రై క్లీన్ మాత్రమే చేయగలిగే ఇలాంటి లేటెస్ట్ ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మొత్తానికి అయితే ప్రియాంక షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ చూపరులను విపరీతంగా అలరిస్తోంది. ఇకపోతే ఈ మధ్యకాలంలో ప్రియాంక మోహన్ రేంజ్ గ్లోబల్ స్థాయికి పాకి పోయిందని చెప్పాలి. వరుసగా పలు చిత్రాలు చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం

చేస్తున్న ఈమెను కొరియా టూరిజం ఆర్గనైజేషన్ కొరియా టూరిజంకి గౌరవ రాయబారిగా నియమించింది. ముఖ్యంగా కొరియన్ సంస్కృతిని అనుభవ పూర్వక ప్రయాణాలను ప్రోత్సహించడానికి, సౌత్ ఇండియాలో ప్రియాంక మోహన్ కి ఉన్న ప్రజాదారణను ఉపయోగించుకొని.. కొరియా టూరిజంను అభివృద్ధి చెందించడం కోసం దక్షిణ కొరియా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యం గా ఈ ఎంపిక ఈమె నటించిన క్రాస్ కల్చరల్ నెట్ ఫ్లిక్స్ ప్రాజెక్ట్ మేడ్ ఇన్ కొరియా తర్వాతే ఇండియా -దక్షిణ కొరియా మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి జరిగినట్లు సమాచారం. ఇక ప్రియాంక మోహన్ చిత్రాల విషయానికి వస్తే.. మేడ్ ఇన్ కొరియా తరువాత తమిళ యాక్షన్ చిత్రం అరసన్ తో పాటు కన్నడ ప్రాజెక్టు 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ వంటి చిత్రాలలో ఈమె నటిస్తోంది.

నేపోకిడ్ నోరు జారిన ఫలితం.. సోషల్ మీడియాలో పంచ్‌లే పంచ్‌లు!

సామాజిక మాధ్యమాలలో సహజంగానే నేపోకిడ్స్ లేదా నటవారసురాళ్లపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రతిభావంతులైన ఔట్ సైడర్స్ కి అవకాశాలు రాకపోవడానికి కారకులు అంటూ విమర్శల్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నేపోకిడ్ ఆలియా చేసిన ఓ కామెంట్ తీవ్ర దుమారం రేపుతోంది. జనం ఆలియాపై రివర్స్ పంచ్‌లతో విరుచుకుపడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.... బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తాజాగా ఒక పబ్లిక్ వేదికపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. భారతదేశంలో మహిళా ప్రాధాన్యత కలిగిన యాక్షన్ సినిమాలకు తానే -పయనీర్- (ఆద్యురాలు) అన్నట్లుగా మాట్లాడిన ఒక వీడియో క్లిప్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ వీడియోపై నెటిజన్లు రకరకాల పంచ్‌లు, సెటైర్లతో దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఆలియా భట్.. భారతదేశంలో మహిళా సెంట్రిక్ యాక్షన్ సినిమాలకు తానే పునాది వేసినట్లుగా సోషల్ మీడియాల్లో వచ్చే కామెంట్లను తాను ఎంతో సంతోషంగా అంగీకరించింది. దీంతో నెటిజన్లు నేపో క్వీన్ అంటూ ఎద్దేవా చేస్తున్నారు. యాక్షన్ జానర్‌లో తనకు మించిన వారు లేరన్నట్లుగా ఆలియా ప్రవర్తించడం చూసి... తోటి - సీనియర్ నటీమణులను గౌరవించడం ఆలియాకు అస్సలు తెలియదంటూ నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సందర్భంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో యాక్షన్ సినిమాలతో మెప్పించిన ఎందరో దిగ్గజ నటీమణుల పేర్లను నెటిజన్లు గుర్తుచేస్తున్నారు. బ్లాక్ అండ్ వైట్ కాలంలోనే అదిరిపోయే యాక్షన్, భీకరమైన స్టంట్స్‌తో అదరగొట్టిన -ఫియర్‌లెస్ నాడియా- మొదలుకొని... హేమమాలిని, శ్రీదేవి, రేఖ వంటి సీనియర్ స్టార్ల వరకు ఎందరో మహిళా ప్రాధాన్యత కలిగిన చిత్రాల్లో రాణించారని గుర్తుచేస్తున్నారు. ఆలియా కంటే ముందే వీరంతా ఇండస్ట్రీలో సరికొత్త చరిత్ర సృష్టించారని కామెంట్స్ పెడుతున్నారు. అంతేకాకుండా... సమకాలీన నటీమణులైన ప్రియాంక చోప్రా, కంగనా రనౌత్, దీపికా పదుకోన్, సోనాక్షి సిన్హా, కత్రినా కైఫ్, తాప్సీ వంటి వారు కూడా కళ్ళు చెదిరే యాక్షన్ సీన్లతో ప్రేక్షకులను అలరించారని సోషల్ మీడియాలో నెటిజన్లు ఉదాహరణలతో సహా వివరిస్తున్నారు. వీరెవ్వరూ కానట్టు కేవలం ఆలియా భట్ మాత్రమే యాక్షన్ చిత్రాలకు ఆద్యురాలిగా క్రెడిట్ తీసుకోవాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడుతున్నారు. సాధారణంగానే ఇండస్ట్రీలో నెపోటిజం (వారసత్వం)పై వచ్చే విమర్శల వల్ల ఆలియా భట్ తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ చరిత్రనే మార్చేసి... తానే యాక్షన్ సినిమాలకు పయనీర్ అని చెప్పుకోవడం ఈ నేపోకిడ్ అహంకారానికి నిదర్శనమని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది సీనియర్లు సాధించిన విజయాలను కనీసం గుర్తించకుండా ఆలియా ఇలా నోరు జారడంపై సోషల్ మీడియా వేదికగా జనం పంచ్‌ల మీద పంచ్‌లు వేస్తున్నారు. ఆలియా భట్ నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ -ఆల్ఫా- జూలై 3న విడుదల కానుంది. ప్రతిష్ఠాత్మక యష్ రాజ్ ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న ఆలియా కొన్నిసార్లు హోస్ట్ ప్రశ్నలకు తడబడుతూ ఇలా దొరికిపోతోందన్నమాట!

గ్లామర్‌కు కొత్త అర్థం... అమైరా బాల్కనీ ఫోటోషూట్ వైరల్!

బాలీవుడ్ నటి అమైరా దస్తూర్ తన సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బాల్కనీలో నిలబడి ఆమె ఇచ్చిన మైండ్ బ్లోయింగ్ పోజులు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. కేవలం అందంతోనే కాకుండా, "నేను రాయలేని కవిత్వాన్ని జీవిస్తున్నాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోల్లో ఆమె ఎక్స్‌ప్రెసివ్ కళ్లు, నేచురల్ గ్లామర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం. అదిరిపోయే అవుట్‌ఫిట్.. కళ్ళు తిప్పుకోలేరు: ఈ హాట్ ఫోటోషూట్‌లో అమైరా వేసుకున్న దుస్తులు చాలా స్టైలిష్‌గా ఉన్నాయి. ఆమె సింపుల్‌గా ఉండే తెల్లటి స్లీవ్‌లెస్ క్రాప్డ్ బ్రాలెట్‌తో పాటు, హై-వేస్టెడ్ లైట్-వాష్ డెనిమ్ షార్ట్స్ ధరించింది. ఈ షార్ట్స్‌కు ఉన్న రగ్గడ్ డిజైన్, పెద్ద పాకెట్స్ ఆమె లుక్‌కు మరింత బోల్డ్ అండ్ ట్రెండీ టచ్ ఇచ్చాయి. ఇక దీనికి తోడు సింపుల్ గోల్డ్ హూప్ ఇయర్ రింగ్స్ పెట్టుకుని, తన వేవీ హెయిర్‌ను వదిలేసి అమైరా దేవకన్యలా మెరిసిపోతోంది. సాశ్రీంశీ =ఘుం - మొదటిసారి మెగా క్లిన్ కారా ఫేస్ రివీల్.. వ్యాటే సర్ ప్రైజ్‌సూంజవతీఅంవఎవత్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్ల వర్షం: అమైరా ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడమే ఆలస్యం, నిమిషాల్లోనే వైరల్‌గా మారిపోయాయి. ఆమె లుక్‌కు ఫిదా అయిన అభిమానులు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. "సూపర్ స్టైల్", "అద్భుతమైన అవుట్‌ఫిట్", "చాలా అందంగా ఉన్నావు", "అమేజింగ్ లుక్" అంటూ నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు పెడుతూ సోషల్ మీడియా పేజీలను నింపేస్తున్నారు. ఇక ఈ బాల్కనీ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ ట్రెండ్ అవుతున్నాయి. ధనుష్ సరసన సూపర్ హిట్ బ్రేక్: అమైరా కెరీర్‌లో అతిపెద్ద బ్రేక్ వచ్చింది మాత్రం సౌత్ సినిమాతోనే. 2015లో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన 'అనేగన్' అనే రోమాంటిక్ థ్రిల్లర్‌లో నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో ఆమె నటనకు గాను బెస్ట్ డెబ్యూటెంట్ విభాగంలో ప్రతిష్టాత్మక 'సైమా' అవార్డు కూడా దక్కింది. ఆ సినిమాతో సౌత్‌లో ఆమెకు ఫ్యాన్ బేస్ బాగా పెరిగింది. అన్ని భాషల్లోనూ సత్తా చాటుతూ: అమైరా కేవలం హిందీ, తమిళ సినిమాలకే పరిమితం కాలేదు. తెలుగు, పంజాబీ భాషల్లోనూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. ఇక తెలుగులోనూ మెరిసిన ఈ బ్యూటీ, నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ మూవీ 'జోగి', ప్రభుదేవాతో 'బఘీర' మరియు 'బంబై మేరీ జాన్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లలో వైవిధ్యమైన పాత్రలు పోషించి వర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. అలాగే 'ఫుర్తీలా' వంటి పంజాబీ సినిమాలతో అక్కడి ప్రేక్షకులను కూడా అలరించింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను కూడా చేయగలనని అమైరా దస్తూర్ నిరూపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అటు గ్లామర్ డోస్ పెంచుతూనే, ఇటు కెరీర్‌లో విభిన్న ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ఈ బాల్కనీ ఫోటోషూట్ ద్వారా తనే ఒక కవిత్వంలా మారిపోయిన అమైరా, మున్ముందు మరెన్నో మంచి సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని, మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801
, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001. APTEL2023/88704 & Published at D.No.4-458,
PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.